



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 154 | మంగళవారం 15 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 154 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 TUESDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00



## మంగళగిరి అధికారులకు లోకేష్ 100 రోజుల ఛాలెంజ్..!

మంగళగిరి : ఏపీలోని మంగళగిరి నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నారా లోకేష్.. ఈ సీటును తన కంచుకోటగా మార్చుకునేందుకు అంది వచ్చిన ఏ అవకాశాన్నీ వదులుకోవడం లేదు. ఇప్పటికే మంగళగిరిలో ఎలక్ట్రిక్ బస్సుల్ని రాష్ట్రంలో అందరి కంటే ముందుగా ప్రారంభించిన లోకేష్.. ఇప్పుడు మరో విషయంలో అధికారులకు టార్గెట్ పెట్టేశారు. అందుకు 100 రోజుల గడువు కూడా ఇచ్చారు.రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే మంగళగిరిలో రూడ్లపై గుంతలు ఎక్కువగానే ఉన్నట్లు తాజాగా గుర్తించిన మంత్రి నారా లోకేష్ ఇవాళ అధికారులతో దీనిపై సమీక్ష నిర్వహించారు. దీంతో 100 రోజుల్లో మంగళగిరిని గుంతలు లేని పట్టణంగా మార్చాలని అధికారులకు లోకేష్ టార్గెట్ ఇచ్చారు. మంగళగిరిలో ఎక్కడా రూడ్లపై గుంతలు లేకుండా చూడాలన్నారు. దీన్నో సవాల్ గా తీసుకుని పని చేయాలని అధికారులకు లోకేష్ సూచించారు.అలాగే స్వచ్ఛత విషయంలో మంగళగిరిని టాప్ లో నిలబెట్టేందుకు ఇవాళ 4.40 కోట్ల రూపాయలతో అత్యాధునిక చెత్త వాహనాలను నారా లోకేష్ ప్రారంభించారు. ఇందులో చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారుల గుంతలు పూడ్చే అధునాతన పాత్ హెూల్ రోడ్ రిపేర్ వాహనం కూడా ఉంది. వీటిని ఉండవల్లిలోని తన నివాసం నుంచే లోకేష్ ప్రారంభించారు.మరోవైపు మంగళగిరిలో గుంతలు లేని రోడ్ల లక్ష్యాన్ని వంద రోజుల్లో సాధించాలని అధికారులకు టార్గెట్ పెట్టిన నారా లోకేష్.. ఆ 100 రోజులు పూర్తయిన తర్వాత ప్రజల నుంచి వీటిపై ఫిర్యాదులు కూడా స్వీకరించాలని మరో ఆదేశం కూడా ఇచ్చారు. అదీ వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ఈ ఫిర్యాదులు స్వీకరించేలా చూడాలన్నారు. తద్వారా మంగళగిరిలో


రహదారుల విషయంలో ఇకపై ఫిర్యాదులు లేకుండా అధికారులకు టార్గెట్లు ఫిక్స్ చేసేశారు.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు...

### రాష్ట్రపతి భవన్ ప్రకటన



అమరావతి: టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

## కోట వినుతకు మరో షాక్..! తేల్చేసిన ఏపీ హెూంమంత్రి..!

అమరావతి: ఏపీలో శ్రీకాళహస్తికి చెందిన జనసేన నాయకురాలు కోట వినుత డ్రైవర్ హత్య కేసులో వరుస ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. తన దగ్గర పనిచేసిన డ్రైవర్ తో వినుత సన్నిహితంగా మెలిగిన ఫొటోలు ఇప్పటికే బయటికొచ్చాయి. అలాగే టీడీపీ నేత బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో వినుత బెడ్ రూమ్ లో కెమెరా పెట్టి డ్రైవర్ వీడియోలు రికార్డ్ చేయడం, ఆ కోపంతో అతనిపై వినుత దంపతులు దాడి చేసినట్లు ప్రస్తుతానికి తేలింది. అయితే హత్య ఎవరు చేసారన్న దానిపై విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే జనసేన పార్టీ వినుతతో పాటు ఆమె భర్త చంద్రబాబుపైనా వేటు వేసింది.అధికార కూటమిలోని జనసేన పార్టీకి చెందిన మహిళా నేత కోట వినుత ఇలా డ్రైవర్ హత్య కేసులో ఆరోపణలతో అరెస్టు అయిన వ్యవహారంపై హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. నేరస్తుల విషయంలో కూటమి



ప్రభుత్వ వైఖరిని ఆమె తేల్చిచెప్పేశారు. నేరస్తులకు కులం, మతం, పార్టీ ఉండదన్నారు. తాము ఈ కేసులో నిందితుల్ని వెనకేసుకురావడం లేదని అనిత గుర్తుచేశారు. దీంతో కోట వినుత వ్యవహారంలో ప్రభుత్వం తొలిసారి అధికారికంగా స్పందించినట్లయింది.మరోవైపు వైసీపీ తాజాగా రప్పా రప్పా కామెంట్స్ చేసిన వారిని వెనకేసుకు వచ్చిందని, తాము మాత్రం అలా చేయడం లేదని హెూంమంత్రి వంగలపూడి అనిత చెప్పుకొచ్చారు. నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడాలనే కోరుకుంటున్నట్లు తెలిపారు. దీంతో కోట వినుత వ్యవహారంలో ప్రభుత్వం కూడా సీరియస్ గా ఉందని అర్థమవుతోంది. ఇప్పటికే డ్రైవర్ హత్య కేసులో కోట వినుత, ఆమె భర్త చంద్రబాబు అరెస్టు కాగానే వీరిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జనసేన నిర్ణయం తీసుకోవడంతో టీడీపీ కూడా ఈ విషయంలో నోరు మెదపలేదు. అదే సమయంలో తమ పార్టీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేరు కూడా రావడంతో ఈ మౌనం వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## తీవ్ర నిరాశలోనే వైకాపా నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు: యనమల



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి వైకాపా నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబుపై పేర్ని నాని చేసిన కామెంట్లపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. చంద్రబాబు ఉన్నంత కాలం.. తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్న భావన జగన్, వైకాపా నేతలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని ధ్వజమెత్తారు.రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని అన్నారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో జగన్ అనైతిక రాజకీయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. "వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషమైనవి, నేరపూరితమైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ.. అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోంది" అని యనమల మండిపడ్డారు.

**ఆ విషయం పేర్ని నాని మరిచారా..? : అనిత**

ఉదయం నిద్రలేస్తూనే నాలుగు రకాల మందులు వాడుతూ.. పది సంతకాలు పెట్టడానికి చేతులు వణికే వారు చంద్రబాబు వయసు గురించి మాట్లాడుతున్నారని హెూం శాఖ మంత్రి అనిత మండిపడ్డారు. తనకు వయసైపోయి ఎన్నికల్లో పోటీకి కుమారుడిని దింపిన విషయం పేర్ని నాని మరిచారా..? అని నిలదీశారు. పేర్ని నాని దిగజారి ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారో ప్రజలు గ్రహించాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో పబ్బం గడుపుకోవాలని చూసే వారిని ఉపేక్షించబోమని మంత్రి అనిత హెచ్చరించారు.

## సీనియర్ నటి బి.సరోజాదేవి కన్నుమూత



అమరావతి:సీనియర్ నటి, పద్మభూషణ్ గ్రహీత బి.సరోజాదేవి (87) కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సోమవారం ఉదయం ఆమె తుదిశ్వాస విడిచారు.తెలుగు, కన్నడ, తమిళ సినిమాల్లో సరోజాదేవి ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్‌ల వంటి దిగ్గజ నటులతో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. 1938 లో కర్ణాటకలో జన్మించిన సరోజాదేవి 13 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 200కు పైగా సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళ, కన్నడ సినిమాలతో అభిమానులను సొంతం చేసుకొన్నారు.1955లో 'మహాకవి కాళిదాస' అనే కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు సరోజాదేవి. 'పెళ్లిసందడి' (1959)లో తెలుగులో అవకాశం వచ్చింది. దీనికంటే ముందు పాండురంగ మహత్యం, భూకైలాస్ ముందుగా విడుదలై గుర్తింపునిచ్చాయి. సీతారామ కల్యాణం (1961), జగదేకవీరుని కథ (1961), శ్రీకష్ణార్జున యుద్ధం (1963), దాగుడు మూతలు (1964), ఆత్మబలం (1964), శకుంతల (1966), దానవీర శూర కర్ణ (1978), అల్లుడు దిద్దిన కాపురం (1991) వంటి పలు తెలుగు సినిమాల్లో నటించారు.1955 నుంచి 1984 మధ్య 29 ఏళ్ల పాటు వరుసగా 161 సినిమాల్లో లీడ్‌రోల్‌లో నటించిన ఏకైక నటిగా సరోజాదేవి చరిత్ర సృష్టించారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను ప్రభుత్వం ఆమెను 1969లో పద్మశ్రీతో, 1992లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.


## భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తే రక్షణ ఇవ్వలేం: సుప్రీం



న్యూఢిల్లీ : అరెస్టు నుంచి తనకు రక్షణ కల్పించాలని కార్టూనిస్ట్ హేమ ంత్ మాలవీయ సుప్రీం కోర్టు లో వేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయ స్థానం కొట్టివేసింది.అతడికి అరెస్టు నుంచి రక్షణ కల్పించడానికి నిరాకరి ంచింది. కొందరు కళాకా రులు, కార్టూనిస్టులు, స్టాండప్ కమెడి యన్‌లు ఈ మధ్య భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది.ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై గతంలో కేసు నమోదయ్యింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలంటూ ఆయన వేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణ జులై 15కు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై కేసు నమోదయ్యింది. మధ్యప్రదేశ్ హైకోర్టులో అతడు ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా..జులై 3న పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కార్టూన్ గీయడంలో ఆయన విచక్షణ లేకుండా ప్రవర్తించాడని పేర్కొంటూ..దానిని తోసిపుచ్చింది. దీంతో మాలవీయ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.దేశంలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో ఈ కార్టూన్ ప్రచురితమయ్యిందని హేమంత్ మాలవీయ సుప్రీం కోర్టుకు తెలిపారు. ఆ సమయంలో వ్యాక్సిన్ భద్రతపై వచ్చిన తప్పుడు సమాచారం, ప్రజల ఆందోళనల నేపథ్యంలో ఒక రాజకీయ నాయకుడు, పౌరుడికి టీకాలు వేస్తున్నట్లు వ్యంగ్య చిత్రాన్ని గీసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఎవరినీ కించపరిచే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

## దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన బాపట్ల జిల్లా కు గౌరవాన్ని తెచ్చిన చీరాల కుప్పడం చీరలు

### జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కించుకున్న చీరాల సిల్క్ చీరలు : కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నుంచి అవార్డు అందుకున్న కలెక్టర్ వెంకట మురళి




రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 14 : బాపట్ల జిల్లా చీరాల సిల్క్ చీరలు తమదైన ప్రత్యేకతతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించిన 'ఒక జిల్లా – ఒక ఉత్పత్తి ఓడిఓపి' అవార్డుల ప్రదానోత్సవంలో చీరాల కుప్పడం చీరలు ఎంపికై, జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నుంచి బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జౌళి, వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత హాజరయ్యారు. చీరాలలో నేయబడే కుప్పడం సిల్క్ చీరలు వాటి ప్రత్యేకమైన నూలుపనితనం, ఆకట్టుకునే రంగుల శైలి, నూతన డిజైన్లతో విస్తృత ఆదరణ పొందుతున్నాయి. ఈ చీరలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల చీరాల ప్రాంతంలోని చేనేత కళాకారులు, నేత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, చీరాల చీరలకు లభించిన ఈ జాతీయ గుర్తింపు జిల్లాకు గర్వకారణమన్నారు. స్థానిక చేనేత పరిశ్రమ అభివృద్ధికి, కళాకారులకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, స్థానిక చేనేత కళాకారుల సమష్టి కృషితోనే చీరాల చీరలకు ఈ బ్రాండ్ విలువ ఏర్పడిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఓడిఓపి పథకం ద్వారా స్థానిక సంపదకు జాతీయ ప్రమాణం లభించిందని, ఇది తమ ఉత్పత్తులకు మరింత మార్కెట్‌ను తెరిచే అవకాశం కల్పిస్తుందని హస్తకళాకారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. చీరాల చీరల వైభవం, నాణ్యతకు ఈ అవార్డు ఒక నిదర్శనమని, దీని ద్వారా చీరాల నేత కళ ప్రపంచానికి మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఫౌండేషన్" చేయూత...



రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 14 : బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అండగా నిలబడతామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం సమ్మెట వారి పాలెం పంచాయతీలో సమ్మెట శ్రీనివాసరెడ్డికి చెందిన ఇల్లు స్టార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయి బాధితులు రోడ్డుపై ఉండడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పాము అందించే సహాయం చిన్నదైనా కష్టకాలంలో ఉన్న బాధ్యత కుటుంబానికి కొంత ఊరట నిస్తుందని తమ సభ్యుల సహాయ సహకారాలతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. బాధితులకు నష్టం జరిగిన వెంటనే తమ సభ్యుడు మద్దిబోయిన గోపి ఆర్గనైజేషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారని వెంటనే సహాయం చేశామన్నారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న బాధితులకు పలువురు దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, నందిపాటి శ్రీరాం సునీల్, బండ్రెడ్డి అకమ్మరావు, యాసం రాజా రమేష్, విన్నకోట శ్రీనివాసరావు, తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.

# బర్లీ కొనుగోలులో సన్న,చిన్నకారు రైతులకు తొలి ప్రాధాన్యం

- వచ్చే సోమవారం నుంచి కొత్త కొనుగోలు విధానం
- 20 క్వింటాళ్ల లోపు రైతు ఉత్పత్తులు ముందుగా కొనుగోలు
- మరిన్ని నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



రాయల్ జర్నలిజం( పర్చూరు) జూలై 14 : బర్లీ పొగాకు కొనుగోలులో సన్న చిన్న కారు రైతులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా లామ్ మండలంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో సమావేశ మందిరములో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ ప్రత్యేక కార్యదర్శి, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు ,రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రతి రైతు పొగాకు కొనుగోలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పొగాకు కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు గౌడన్ల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నామన్నారు. మరిన్ని నూతన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్న సన్న కారు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతన కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. కంపెనీలు సైతం కొనుగోలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. 20 క్వింటాళ్ల లోపు రైతులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి తర్వాత 20 క్వింటాళ్ల సరకు పై బడి వున్న రైతుల కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద రైతులకు కూడా సమాంతరంగా తేదీలను ఖరారు చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో గోడౌనులు నిండుకున్న పరిస్థితులలో రైతులు అనవసర భయాలకు గురికావద్దని ప్రభుత్వమే పూర్తి రవాణాను భరించి స్థానికంగా కొత్త గోడౌన్లకు పొగాకు సరుకును చేరుస్తుందని తెలిపారు . సన్న చిన్నకారు రైతులకు కొనుగోలులో అత్యంత ప్రాధాన్యం ఇచ్చే విధముగా ప్రభుత్వం రాబోవు సోమవారం 21/07/25 నుండి ఒకటి నుండి ఇరవై క్వింటాళ్ల పొగాకు ఉత్పత్తి వరకు నాణ్యత ప్రమాణాలకు అనుగుణముగా కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి రవికుమార్ ఇంధన శాఖ మంత్రి వర్చువల్ గా పాల్గొనగా శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు, రామాంజనేయులు పాల్గొన్నారు . వ్యవసాయ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ ఐఏఎస్,వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు ఐఏఎస్ మార్కెటింగ్ కమిషనర్ సునీత ,పొగాకు బోర్డు కార్యదర్శి ,పల్నాడు జిల్లా కలెక్టర్,ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ లు ,ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.



# పి.జి.ఆర్.ఎస్ లో నమోదయ్యే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి: గంగాధర్ గౌడ్

రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 14 : బాధితులైన ప్రజలకు తక్షణమే న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులైన ప్రజలు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. పరిష్కరించి, న్యాయం చేయాలని అభ్యర్థించారు. పి.జి.ఆర్.ఎస్ లో నమోదయ్యే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని డిఆర్ఓ చెప్పారు.





రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. సమస్య పరిష్కారం అయిన విషయాన్ని లికిత పూర్వకంగా తెలుగులో ధ్రువీకరణ పత్రాన్ని ఫిర్యాదుదారులకు అందించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, ఉప కలెక్టర్ నాగిరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నిత్యవసర సరుకులు పంపిణీ...

రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 14 : సోమావారం రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల మాజీ అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త కుమారుడు కోళ్ళపూడి జై కృష్ణ సాయి జన్మదినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో శారా ఫెయిత్ ఫౌండేషన్ నందు గల పేద విద్యార్థులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు కోళ్ళపూడి జై కృష్ణ సాయి జన్మదినోత్సవం సందర్భంగా శారా ఫెయత్ ఫౌండేషన్ పేద విద్యార్థులకు నిత్యవసర సరుకులు అందజేయడం, విద్యార్థులు మధ్య జన్మ దినోత్సవం కట్ చేసి వారితో వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా జై కృష్ణ సాయి ని అభినందిస్తూ వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, మాజీ అధ్యక్షులు ఉపేంద్ర గుప్త, సాయి ప్రణీత, రోటరీ సీనియర్ సభ్యులు కొల్లా శ్రీనివాసరావు, గ్రీటింగ్స్ చైర్మన్





ఎం మస్తాన్ వలీ, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదబాధితునికి ఆర్థిక సాయం అందించిన వేగేశన నరేంద్ర వర్మ



రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 14 : షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఇంటిని సందర్శించి ఆర్థిక సహాయం అందజేసిబాధితుడికి భరోసా కలిగించి సేవా సంకల్పం ఏమాత్రం ఆగదని స్పష్టం చేశారు శాసన సభ్యులు వేగేసన నరెంద్రవర్మ. కర్లపాలెం మండలం సమ్మెటవారి పాలెం గ్రామానికి చెందిన సమ్మెట శ్రీనివాస రెడ్డి గారి ఇల్లు, ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమవడంతో, ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్న సందర్భంలో, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు వ్యక్తిగతంగా గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. "ఆదుకుంటా అధైర్యపడొద్దు" అని చెప్పిన ఆయన, వేగేశన ఫౌండేషన్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందజేస్తూ, బాధిత కుటుంబానికి మానవీయ మద్దతు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చినదే సేవ కోసం, పదవి కోసం కాదు, బాధను పంచుకునేందుకు. ప్రతి ఇంటి బాధే నా బాధ. ఇలాంటివి ఎక్కడైనా జరుగుతే, వేగేశన ఫౌండేషన్ తరపున స్పందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాను" అని అన్నారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, విద్యా సహాయాలు, అత్యవసర ఆర్థిక మద్దతులు నిర్వహించబడినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ఈ సేవా కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగవు అని స్పష్టం చేశారు.

# అర్జీదారులు సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి





రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 14 : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిర్వహించారు. అర్జీదారులు సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, స్థల వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 68 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. సమస్యలు చట్టపరంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణిత గడువులోగా చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. పరిష్కరానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అర్జీదారులు సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి.... జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 14 : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిర్వహించారు. అర్జీదారులు సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, స్థల వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 68 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. సమస్యలు చట్టపరంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణిత గడువులోగా చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. పరిష్కరానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కోన ప్రభాకారరావు విగ్రహాన్ని పాత బస్టాండు సెంటర్ లోనే పునః స్థాపించాలి

రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 14 : బాపట్ల ముద్దుబిడ్డ..బాపట్ల ఖ్యాతిని ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లిన మహనీయుడు, ప్రజా నాయకుడు, మాజీ గవర్నర్ కోన ప్రభాకారరావు విగ్రహాన్ని స్థానిక పాత బస్టాండు సెంటర్ లోనే పునః స్థాపించాలని స్థానిక ప్రజలు సంతకాల సేకరణ అభిప్రాయాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం పి.ఆర్.జి.ఎస్ %ూ+=ూ% లో డిఆర్వో గంగాధర్ గౌడ్ కు వినతి పత్రమునకు సంతకాల సేకరణ పత్రాలను జతచేసి బాపట్ల మండల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, బాపట్ల మండల వైసీపీ అధ్యక్షులు మరుప్రోలు కొండలరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గవిని కృష్ణమూర్తి, బాపట్ల జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, వైసీపీ సీనియర్ నాయకులు మచ్చా శ్రీనివాసరెడ్డి మరియు కర్లపాలెం కిషోర్ తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ బాపట్లలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి బాపట్ల ప్రజలకు ఎన్నో సేవలను అందించి దేశంలో మూడు రాష్ట్రాలకు గవర్నర్ గా సేవలందించి బాపట్ల కు ఎంతో ఘనత,



పేరు తెచ్చిన మహనీయుడు అందరివాడు కోన ప్రభాకరరావు అని కొనియాడారు. ఆయన విగ్రహాన్ని తొలగించిన చోటనే వెంటనే నూతనంగా పునఃస్థాపించాలని జిల్లా కలెక్టర్ కు, బాపట్ల పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ డి.ఆర్.ఓ మరియు బాపట్ల మునిసిపల్ కమీషనర్ ని కోరామని చల్లా రామయ్య తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంను తక్షణమే అమలు చేయాలి

## వైద్య ఆరోగ్య శాఖామంత్రికి"జాప్" డిమాండ్



కాకినాడ (రాయల్ జర్నలిజం) జూలై 14 : గత కొంత కాలంగా నిలిచిపోయిన వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంను తక్షణమే పునరుద్దరించా లని జర్నలిస్ట్ ఆసోషియేష న్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ను జాప్ బృందం కలిసింది. ఆయన ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల వైద్య సేవలకు సంబంధి ంచిన సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుపిఎస్ఎం కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న ఆరోగ్యశ్రీలో అందుబాటు లో లేని పలు వైద్య సేవలు వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం (డబ్లూ జె హెచ్ ఎస్) ద్వారా అమలవుతున్నా యని తెలిపారు. అయితే ఆన్లైన్లో జర్నలిస్టుల హెల్త్ స్కీం యాక్టివేషన్ లో ఉన్నట్లు చూపుతున్నా ప్రాసెస్ లో మాత్రం అది జరగడంలేదన్నారు. ఆపరేషన్ చేయించుకునేవారికి అసలు ఫైలింగ్ జరగని పరిస్థితి ఉందన్నారు. ఈ స్కీం అమలుకు అయ్యే సొమ్ములో ప్రభుత్వ వాటాతో పాటు, జర్నలిస్టుల వాటా కూడా ప్రతి ఏడాది ఉంటుందన్నా రు. జిల్లా ఆధ్యక్షులుఎంఎన్ఎస్ కనకాద్రి మాట్లాడుతూ చాలా కాలంగా ఈ పథకం అమలు కాకపోటంతో జర్నలిస్టులు పలు ఇబ్బందులకు గురవుతు న్నారని తెలిపారు. జర్నలిస్టులు ప్యానెల్ అసుపత్రులను సంప్రదిస్తే చర్చల దశలోనే ఉందని చెబుతున్నారని తెలిపారు. ఈ పథకం పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అయితే జర్నలిస్టుల స్కీం అమలులోకి వచ్చే వరకూ జర్నలిస్టుల వైద్యానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆయన జిల్ల వైద్యాధికారికి తగిన గిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మంతెన శ్రీనివాసరాజు,ప్రకాష్,రమేష్,పితాని రాము,గీసాల శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తమ భూములను ఆన్లైన్ చేయాలని రైతుల వినతి



కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 14: ప్రత్తిపాడు మండలం ఉద్దండ జగన్నాధపురం సర్వే నెంబరు 59/2లో ఉన్న సుమారు 80 ఎకరాల భూమి ఉందని దానిపైన 70 మంది రైతులు వరకు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ఆ గ్రామానికి చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ రైతులు మాట్లాడుతూ తాము సుమారు 60 ఏళ్ల నుంచి ఆ భూమిని కొనుగోలు చేసి తామందరం వ్యవసాయం చేసుకుంటున్నామని చెప్పారు. గతంలో ఆన్లైన్లోనే ఉండేదని ఏడాది క్రితం జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాల్లో భాగంగా తమ గ్రామంలో నిర్వహించిన రీ సర్వేలో ఆన్లైన్ అడంగల్ నందు నమోదు కాలేదన్నారు. ఈ విషయంపై ప్రత్తిపాడు తహాశీల్దార్ కార్యాలయం వెళ్లి కలిసినా వారు స్పందించలేదని ఈ సమస్య కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పరిధిలో ఉంటుందని ఆయనే ఈ సమస్యను పరిష్కరిస్తాడని చెప్పారన్నారు. ఆన్లైన్లో 1బిబి అడంగల్లో నమోదు కాని కారణంగా తమకు వ్యవసాయం చేసుకునే నిమిత్తం రుణాలను బ్యాంకులు మంజూరు మంజూరు చేయటం లేదన్నారు. అందువల్ల తమ సమస్యను తక్షణమే పరిష్కరించి అడంగల్ 1బిబిలో నమోదు చేయించాలని ఉద్దండ జగన్నాధపురం రైతులు కోరారు.

# సేవారంగంలో లయన్స్ ఎలైట్ ప్రత్యేక స్థానం: డాక్టర్ బాదం




కాకినాడ (రాయల్ జర్నలిజం) జూలై 14 : లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులుగా కందాల రవీంద్రనాథ్, కార్యదర్శిగా వడ్డాది ఆదిత్య, కోశాధికారిగా బి .ఆర్.ఎమ్ హాస్పిటల్ అధినేత నేదునూరి అనంత రామలింగేశ్వర శర్మ, ప్రథమ ఉపాధ్యక్షులుగా పివి రాఘవరావు, ద్వితీయ ఉపాధ్యక్షులుగా ఎం జి శ్రీ రామ సాగర్ ,సంయుక్త కార్యదర్శిగా టీవీ సత్యనారాయణ ,మెంబర్షిప్ చైర్ పర్సన్ గా కటకం శ్రీనివాస్ సర్వీస్ కమిటీ చైర్ పర్సన్ గా కెప్టెన్ అజ్జరపు మల్లికార్జున రావు, ఐపిపీగా మైలవరపు సత్యనారాయణ, క్లబ్బు అడ్మినిస్ట్రేటర్ గా ముంజనూరి విశ్వేశ్వర రావు ,క్లబ్బు ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ గా ఎం ఎస్ ఆర్ వి సత్యనారాయణ ,క్లబ్బు మార్కెటింగ్ కమ్యూనికేషన్ చైర్ పర్సన్ గా మండలీక వెంకట శాస్త్రి, క్లబ్బు డైరెక్టర్లుగా జి సత్యనారాయణ ,చల్లా శ్రీనివాస నిరంజన్, ఎం వి సుబ్రహ్మణ్యం, నల్లమిల్లి సత్తిరెడ్డి ,సుబ్రహ్మణ్యం, ఆర్ శ్రీనివాసరావు ,ఆర్ పాండురంగా విఠల్,, బి గోవిందరావు ప్రభుతులు బాధ్యతలు స్వీకరించారు ఆదివారం రాత్రి స్థానిక చల్లా ఫంక్షన్ హాల్ లో లయన్స్ ఎలైట్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాన్ని ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ ఇండక్షన్ ఆఫీసర్గా పాల్గొని కొత్త కార్యవర్గం చేత ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐ పి డి జి ఇ వి వి ఈశ్వర కుమార్, ప్రత్యేక అతిథిగా జై ఎన్ టి యు ఫార్మర్ ఇన్చార్జ్ వైస్ ఛాన్సర్ డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ, గౌరవ అతిథులుగా ప్రథమ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్, ద్వితీయ వైస్ డిస్టడ్ గవర్నర్ పి ఉమామహేశ్వరరావు, లయన్స్ ఎలైట్ క్లబ్ వ్యవస్థాపకులు పి డి జి ముంజులూరి విశ్వేశ్వర రావు, రీజనల్ చైర్ పర్సన్ దేవత పుత్రరావు, జోన్ చైర్ పర్సన్ మైలవరపు సత్యనారాయణ వేదిక నలంకరించి ప్రసంగించిన వారిలో ఉన్నారు ఇన్స్టిలేషన్ ఆఫీసర్గా పాల్గొని నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం సభను ఉద్దేశించి పి డి జి డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ లయన్స్ ఎలైట్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు లయనిజం లోనే కొత్త వరవడికి శ్రీకారం చుట్టిందని అన్నారు .ఎవరు ఊహించని విధంగా క్రీడారంగంలో చేసిన కార్యక్రమాలు లయన్స్ డిస్ట్రిక్ట్ లోనే నూతన చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు .క్లబ్బు ప్రారంభించినప్పుడు నుండి నేటి వరకు క్రీడా విద్య వైద్య ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో లయన్స్ ఎలైట్ తీసుకొన్న శ్రద్ధ ప్రశంసనీయమని అన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు మంజులూరి విశ్వేశ్వరరావు లోని సేవాగుణం లయ నిజానికి ఎంతో తోడ్పడిందని కొత్త వారికి ఉత్సాహాన్ని కలిగించిందని కొనియాడారు .ఈ క్లబ్ లో సభ్యులుగా వారు సమాజంలో ఉన్నత బాధ్యతలు నిర్వహించిన అధికారులు ఉండటం క్లబ్బు ప్రగతికి ఒక వరంగా డాక్టర్ బాలకృష్ణ ప్రస్తావించారు. కుటుంబ సభ్యులకు కూడా లయజంలోనే కొనసాగడమే కాక వారి గృహిణులు కూడా లయన్స్ సభ్యులుగా విజన్ క్లబ్ ద్వారా సేవలు అందించడం గొప్ప విషయమని డాక్టర్ బాలకృష్ణ అభినందించారు. ఇటువంటి క్లబ్బులకు అతిథులుగా రావాలంటే ఎంతో ఆనందంగాను, ఉత్సాహంగాను, స్ఫూర్తిదాయకంగానూ ఉంటుందని లయనిజం యొక్క అభివృద్ధికి మీరు చేస్తున్న కృషిని ఎంత ప్రశంసించిన సరిపోదని డాక్టర్ బాలకృష్ణ అన్నారు. క్లబ్బుకు పిల్లర్సుగా విశ్వేశ్వరరావు మరియు శాస్త్రి లు ఉండటం వల్లే లయన్స్ ఎలైట్ క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ అందరికీ ఆదర్శంగానూ లయన్స్ వ్యవస్థాపకుల ఆశయాలకు అంకితమై పనిచేస్తున్నారని డాక్టర్ బాల కృష్ణ అంటూ సభలో ఉన్న వారందరూ నిలబడి కరతల ధ్వనులతో అభినందనలు తెలియపరచ వలసిందిగా కోరారు. వివరాలు ను వేముగంటి నరసింహ రావు, డాక్టర్ వై వి పరశు రామ్, యాతగిరి మద్వేష్ తెలిపారు

# ఆంజనేయ నగర్ లో సుపరిపాలకు తొలి అడుగు...



కాకినాడ రూరల్:(రాయల్ జర్నలిజం) జూలై 14 : స్థానిక రమణయ్యపేట ఆంజనేయ నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం టిడిపి నాయకులుచేపట్టారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ కరపత్రాలను పంపిణి చేసి కూటమి ప్రభత్వం ఏడాది పాలనలో ఎలావుందీ అని రమణయ్యపేట టీడీపీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ శేఖర్, మహిళా నాయకురాలు 57వ బూత్ కన్వీనర్ రత్నం ప్రజలను అడిగి తెలుసుకున్న తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు రూరల్ టిడిపి కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు దంపతుల ఆదేశాలతో ఏడాదిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఏ రకంగా అందాయి అనే విషయాన్ని డోర్ టు డోర్ వెళ్లి తెలుసుకుంటున్నామని. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తామని అన్నారు. ఏ ఇంటికి వెళ్ళినా ఎంతో ఆనందంగా పథకాలు మాకు అందుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం అని వాళ్లే కరపత్రాలు తీసుకొని టిడిపికి జై కొడుతున్నారని అన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## స్మార్ట్ మీటర్ల రద్దుకై సీపీఐ దశలు వారి పోరాటం : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు



సామర్లకోట(రాయల్ జర్నలిజం) జూలై 14 : హమాలీ ఆటో కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే బడ్జెట్ లో నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు సోమవారం ఉదయం స్థానిక రైల్వే గూడ్స్ యార్డ్ లో రైల్వే హమాలీ కార్మికల సమావేశం సాయిబాబా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు ధాపాలుగా అందోళన నిర్వహించిందని మధు గుర్తు చేశారు ఇప్పటకే ముఖ్యమంత్రి ను కలిసి వినతి పత్రాలు కూడా ఇచ్చామన్నారు స్మార్ట్ మీటర్ల రద్దు కోసం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కింద స్థాయి నుండి ఆందోళనకు సిద్ధం కావాలని కోరారు సిపిఐ కాకినాడ జిల్లా మహాసభలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని 16 న మన సమర్లకోట లో ప్రజాప్రదర్శన జరగనుంది అని దీనికి హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని మధు పిలుపునిచ్చారు ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ , పట్టణ కార్యదర్శి పి సత్యనారాయణ , గద్దె వెంకటేశ్వరావు రామకృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# తుని పట్టణంలో బంగారం చోరీ

కాకినాడ (నేటి సత్తా విలేకరి) జూలై 14 : తుని పట్టణ పాముకుల వారివీధిలో దొంగతనం జరిగినట్లు ఆ ఇంటి యజమాని నక్క లోకేష్ మీడియాకి తెలియజేసారునివాసంలో ఉన్న వారంతా ఆదివారం ఉదయం పెద్దాపురం మరిడమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లి తిరిగి రాత్రి 11 గంటలకు ఇంటికి రావడం జరిగిందన్నారు.యధావిధిగా తలుపులు తీసి కింద పోర్సన్ లో కి వెళ్లి నీళ్లు తాగి మరల తాళం వేసి మెడపైకి వెళ్లి అందరూ పడుకున్నారనిఉదయం 6 గంటలకు నిద్రలేచి కిందకి రాగా తలుపులు తాళం బద్దలు కొట్టి ఉన్నవని ఇంట్లో ఉన్న 100 గ్రాముల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు ఆపహరించకపోయినట్లుగా తెలిపారు. విషయాన్ని తుని పట్టణ పోలీసులకు పిర్యాదు చేయగా వారు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు.మొత్తం బంగారం విలువ 10 లక్షలకు పైగా ఉంటుందని బాధిత కుటుంబం తెలిపింది

# ఘనంగా లయన్స్ క్లబ్ కాకినాడ రూరల్ నూతన క్లబ్ ప్రారంభోత్సవం



కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 14 : స్థానిక లయన్స్ క్లబ్ కమ్యూనిటీ భవనం లో నూతన లయన్స్ క్లబ్ " లయన్స్ కాకినాడ రూరల్ " ఘనంగా ప్రారంభించారు.ప్రముఖ దంత వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ క్లబ్ అద్యక్షులు గా లయన్ వెంకటేశ్వర రావు కార్యదర్శి గా లయన్ రంగనాయకులు కోశాధికారి గా ప్రమాణ స్వీకారం చేసారు.లయన్స్ పూర్వ గవర్నర్ లు లయన్ బాదం బాలకృష్ణ, లయన్ రమేష్ , లయన్ విశ్వేశ్వర రావు నూతన కార్యవర్గ సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. గత సంవత్సరం లయన్స్ గవర్నర్ లయన్ ఈశ్వర రావు మాట్లాడుతూ"డా అడ్డాల సత్యనారాయణ 2000 వ సంవత్సరం నుంచి లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ లో వివిధ హోదాలలో కొన్ని వందల వైద్య శిబిరాలు ,రక్తదాన శిబిరాలు ,పర్యావరణ పరిరక్షణ వంటి ఎన్నో సేవా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి,ఇప్పుడు ఈ నుతన క్లబ్ కి చార్టర్ అద్యక్షుడి గా బాద్యత చేపట్టడం ఆనందంగా ఉన్నదని,డా అడ్డాల ఇలాగే ఆయన సేవా కార్యక్రమాలు నిరంతరంగా చేయాలని కోరుకుంటునాను అని అన్నారు. కాబోయే లయన్స్ గవర్నర్ లయన్ చిట్నీడి శ్రీనివాస్ మాట్లాడుతూ"గత 28 సంవత్సరాలుగా మన కాకినాడ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజల కు అత్యుత్తమ దంత వైద్యం అందిస్తూ ,అలాగే సమయం చిక్కినప్పుడు ఏదో సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజలలో ఉండే వైద్యులు డా అడ్డాల ఈ నూతన క్లబ్ ని చాలా ప్రగతి పథంలో నిలుపుతారని అన్నారు. అనంతరం పూర్వ లయన్స్ గవర్నర్ ల చేతుల మీదుగా లయన్స్ కాకినాడ రూరల్ క్లబ్ కి లయన్స్ ఇంటర్నేషనల్ నుంచి వచ్చిన "చార్టర్" ని అందజేసి క్లబ్ సభ్యులందరికీ లయన్స్ పిన్ లుసర్టిఫికెట్లను అందచేసారు. ఈ కార్యక్రమం లో లయన్ నిమ్మకాయల వెంకటేశ్వర రావు ,లయన్ తలారి రామచంద్ర రావు, లయన్ ప్రభుదాస్, లయన్ మిరియాల రామచంద్ర రావు, లయన్ కామేశ్వరి, లయన్ కంచుమర్తి శ్రీనివాస్ ,నాళం కేసవ్ పలు లయన్స్ క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళల పై దాడులు జరుగుతుంటే హోం మంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

## జమ్మలమడక నాగమణి



కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 14 : కూటమి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా, కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హారిక పై జరిగిన దాడిని బాధాకరం. ఈ విషయం తెలిసిన తర్వాత ఉప్పల హారిక ని ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగినది. కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వనిత మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి , రాష్ట్రం మరియు జిల్లా మహిళా నాయకులు, మరియు రాష్ట్ర లిమహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడక నాగమణి పాల్గొనడం జరిగినది.ఐ జమ్మలమడక మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతుంటే హోం మంత్రి అనిత ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# శ్రీశైలం వెళ్లే భక్తులకు బ్యాడ్‌న్యూస్.. ఉచిత స్పర్శ దర్శనం రద్దు చేశారు, ఎందుకంటే!

శ్రీశైలం మల్లన్న భక్తులకు ఒక ముఖ్య గమనిక! ఈ నెల 15 నుండి 18 వరకు ఉచిత స్పర్శ దర్శనాలు తాత్కాలికంగా రద్దు చేయబడ్డాయి. జలాశయం గేట్లు తెరవడంతో భక్తుల రద్దీ పెరిగిన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి, శ్రీశైలం వెళ్ళే భక్తులు ఈ మార్పును గమనించి, మీ దర్శన ప్రణాళికను మార్చుకోవడం మంచిది. మరిన్ని వివరాల కోసం ఆలయ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.శ్రీశైలం మల్లన్న భక్తులకు బ్యాడ్ న్యూస్.. ఉచిత స్పర్శ దర్శనాలు రద్దు చేశారు. శ్రీశైలం ఆలయంలో ఈ నెల 15 నుంచి 18 వరకు మల్లికార్జునస్వామి ఉచిత స్పర్శ దర్శనాన్ని నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో ఎం శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైల జలాశయం గేట్లు తెరవడంతో భక్తులు, పర్యాటకుల రద్దీ పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత రెండు రోజులుగా భక్తుల రద్దీ కనిపిస్తోందని.. కాబట్టి సర్వ దర్శనం క్యూలైన్‌లలో భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం మాత్రమే ఉంటుందన్నారు. శ్రీశైలం వచ్చే భక్తులు ఈ మార్పును గమనించి సహకరించాలన్నారు.ఈ నెల 1 నుంచి శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివారి భక్తుల్ని ఉచిత స్పర్శ దర్శనానికి అనుమతించారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఉచిత స్పర్శ దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం 1:45 నుంచి 3:45 వరకు దర్శనం ఉంటుంది. రోజుకు 1200 నుంచి 1300 మంది భక్తులకు అవకాశం కల్పిస్తున్నారు. గంటకు 600 మంది చొప్పున రెండు గంటల పాటు దర్శనం చేసుకోవచ్చు. గతంలో స్పర్శ దర్శనానికి నేరుగా వెళ్లే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు టోకెన్ విధానం ప్రవేశపెట్టారు. ఉచిత క్యూలైన్‌లో ఆధార్ కార్డు చూపిస్తే టోకెన్ ఇస్తారు. దీని ద్వారా భక్తులను క్రమ పద్ధతిలో దర్శనానికి అనుమతిస్తారు.స్పర్శ దర్శనానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని ఆలయ అధికారులు తెలిపారు. మల్లికార్జున స్వామిని స్పర్శించడం శ్రీశైలం, కాశీలో మాత్రమే భక్తులకు అవకాశం ఉంది. భక్తుల కోరిక మేరకు క్యూ లైన్‌లో వచ్చే భక్తులకు ఆధార్ ద్వారా టోకెన్ జారీ చేసి ఉచిత స్పర్శ దర్శనం కల్పించే ఏర్పాటు చేశారు. ప్రభుత్వ సెలవులు, బ్రహ్మోత్సవాలు, మహోత్సవాలు, పర్వదినాల్లో స్పర్శ దర్శనం ఉండదు. మిగిలిన రోజుల్లో మంగళవారం నుంచి శుక్రవారం వరకు దర్శనం చేసుకోవచ్చు. అయితే తాజాగా భక్తుల రద్దీని గమనించి ఈ నిర్ణయం తీసుకున్నారు.. శ్రీశైలం వెళ్లే భక్తులు ఈ విషయాన్ని గమనించి దర్శనం ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

## కర్నూలు రైతు అద్భుతం..



అమరావతి : కర్నూలు జిల్లాకు చెందిన రైతు పెద్ద అంజినయ్య ఎకరం పొలంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసి అద్భుత ఫలితాలు సాధించారు. తక్కువ పెట్టుబడితో 19.2 క్వింటాళ్ల దిగుబడి సాధించి రూ.87 వేల నికర ఆదాయం పొందారు. ఈయన కృషికి గుర్తింపుగా తమిళనాడులో జరిగిన జాతీయ సదస్సులో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా జాతీయ పురస్కారం అందుకున్నారు. అంజినయ్య ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట సరిగా పండక అల్లాడిపోతున్నారు. నీళ్ల సదుపాయం లేక పంటలు ఎండిపోయి, పురుగుల దెబ్బకు పంట నాశనమై ఇలా ఎన్నో కష్టాలు ఎదురవుతున్నాయి. కానీ కొందరు రైతులు మాత్రం వ్యవసాయంలో అద్భుతాలు చేస్తున్నారు. కర్నూలుకు చెందిన రైతు కూడా అదే చేశారు.. ఆయన ఎకరా పొలంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంటను పండించి పురస్కరాన్ని అందుకున్నారు.. ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం తారాపురానికి చెందిన పెద్ద అంజినయ్య వ్యవసాయం చేస్తున్నారు. ఆయన ఎకరం పొలంలో గతేడాది అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. అయితే వాస్తవానికి ఎకరానికి మూడు ప్యాకెట్ల పత్తి విత్తనాలు నాటాల్సి ఉంటుంది. కానీ అంజినయ్య మాత్రం అధిక సాంద్రత పద్ధతిని ఫాలో అయ్యారు.. మూడు ప్యాకెట్ల బదులు ఐదున్నర ప్యాకెట్లు నాటారు. ఈ పంట సాగు కోసం రూ.35 వేల పెట్టుబడి పెట్టారు. అయితే పత్తి పంట దిగుబడి బాగా వచ్చింది.. 19.2 క్వింటాళ్ల పత్తి దిగుబడి రాగా.. వెంటనే వ్యవసాయ మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయించారు.పత్తి పంటను విక్రయించగా.. అంజినయ్యకు రూ.1.22 లక్షలు ఆదాయం వచ్చింది. రైతు పత్తి పంటకు పెట్టుబడి పోను నికరాదాయం రూ.87వేలు వచ్చింది. అంజినయ్య చేసిన అద్భుతానికి గుర్తింపుగా.. జులై11న తమిళనాడులోని కొయంబత్తూరులో ఉన్న పత్తి జాతీయ సదస్సును.. నాగ్‌పూర్ పత్తి పరిశోధన సంస్థ వారు నిర్వహించారు. ఈ మేరకు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసిన కర్నూలు జిల్లాకు చెందిన రైతు అంజినయ్యకు జాతీయ పురస్కారం దక్కింది. ఈ మేరకు కేంద్రమంత్రుల చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అయితే నాగ్‌పూర్ పత్తి పరిశోధన సంస్థ.. అధిక సాంద్రత పద్ధతిలో వ్యవసయాన్ని రైతుల్లోకి తీసుకెళ్లేందుకు పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకుంది. మొత్తం మీద ఎకరా పొలంలో అధిక సాంద్రత పద్ధతిలో వ్యవసాయం చేసిన రైతు అంజినయ్య ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు.. జాతీయ పురస్కారాన్ని కూడా అందుకున్నారు.

## ఏపీకి కేంద్రం నుంచి తీపికబురు..

అమరావతి : కోనసీమ జిల్లా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అల్లవరం మండలం ఓడలరేవు సమీపంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అనుమతులు లభించాయని అమలాపురం ఎంపీ గంటి హరీశ్ మాథుర్ తెలిపారు. దీనికోసం ఏడు ఎకరాల స్థలాన్ని సేకరించామని, నిధులు కూడా విడుదలయ్యాయని ఆయన వెల్లడించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కానుందని ఎంపీ పేర్కొన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్రం తీపికబురు చెప్పింది.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా కోనసీమ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం మంజూరైందని అమలాపురం ఎంపీ గంటి హరీశ్ మాథుర్ తెలిపారు. ముమ్మిడివరంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుతో కలిసి ఈ విషయాన్ని వెల్లడించారు. అల్లవరం మండలం ఓడల రేవు సమీపంలో ఈ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కానుందన్నారు ఎంపీ గంటి హరీశ్ మాథుర్. ఈ మేరకు కేంద్రీయ విద్యాలయం కోసం ఏడు ఎకరాల స్థలం సేకరించామని తెలిపారు. దీని కోసం రూ.3.5 కోట్ల నిధులు విడుదలయ్యాయని వివరించారు. ఈ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స హకరించారని ఎంపీ తెలిపారు.. మంత్రి లోకేష్‌కు ఎంపీ, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు త్వరలోనే ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు సంబంధించి ప్రక్రియ ప్రారంభంకానుంది. కోనసీమ మాత్రమే కాదు మరికొన్ని జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయం కూడా ఈ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.'డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణం కోసం 7.50 ఎకరాల భూసేకరణకు అదనంగా రూ.3.30 కోట్లు మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనా ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీచేసింది. ఇది కొంతకాలంగా కోనసీమ ప్రజలు ఎదురుచూస్తున్న ఆశయానికి దారిచూపుతుంది. మన ప్రాంతంలోని మత్స్యకార కుటుంబాలు, వ్యవసాయ కార్మికులు, ONGC తదితర రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు స్థానికంగా ఉన్నతమైన CBSE విద్యను అందించే అవకాశం కల్పిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను' అన్నారు.'ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి , విద్యా శాఖకు, జిల్లా యంత్రాంగానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పిల్లల భవిష్యత్తు కోసం ఒడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు నా కృషిని కొనసాగిస్తానని తెలియజేస్తున్నాను' అంటూ ఎంపీ గంటి హరీశ్ మాథుర్ ట్వీట్ చేశారు.

## ఏపీకి మరో కొత్త నేషనల్ హైవే.. ఏకంగా 200 కిలోమీటర్లు, ఈ మూడు జిల్లాల దశ తిరిగినట్లే

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం శుభవార్త తెలిపింది. ఉత్తరాంధ్రలో మూలపేట పోర్టు నుంచి భీమిలి వరకు గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ హైవే రానుంది. చంద్రబాబు నాయుడు అభ్యర్థన మేరకు నితిన్ గడ్కరీ దీనికి అంగీకరించారు. ఇది పోర్టుకు అనుసంధానంగా ఉండి పర్యాటకాన్ని, పరిశ్రమలను అభివృద్ధి చేస్తుంది. సుమారు 200 కిలోమీటర్ల మేర దీని నిర్మాణం జరగనుంది. ఈ హైవుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరో తీపికబురు చెప్పింది.. ఉత్తరాంధ్రలో కీలకమైన మరో గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు లైన్ క్లియర్ అయ్యింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నుంచి భీమిలి వరకు గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ హైవే నిర్మాణం కానుంది. ఇటీవల ఈ హైవే గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.. దీంతో ఓకే చెప్పారు. ఈ హైవే మూలపేట పోర్టుకు అనుసంధానంగా ఉంటుందని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా, వేగంగా వెళ్లేందుకు ఉపయోగంగా ఉంటుంది అంటున్నారు. ఈ హైవేకు సంబంధించి డీపీఆర్ తయారీ, భూసేకరణ ప్రక్రియ చేపట్టనున్నారు.విశాఖపట్నం నుంచి భీమిలి వరకు జాతీయ రహదారి ఉంది.. భోగాపురం దగ్గర ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోంది.. అటు శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు ఆరు లేన్ల రహదారి అవసరం ఉందన గుర్తించారు. అందుకే భోగాపురం ఎయిర్ పోర్టుకు, మూలపేట పోర్టుకు కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు.. విశాఖఫట్నం వరకు లింక్



చేయనున్నారు. అటు పర్యాటకం అభివృద్ధి చెందడంతో పాటుగా ఆక్వా పరిశ్రమలు కూడా వస్తాయని భావిస్తున్నారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ హైవేకు సంబంధించి ఫోకస్ పెట్టారు. ఆయన కూడా ఈ కోస్టల్ నేషనల్ హైవే ఆవశ్యకతను కేంద్రానికి వివరించారు. అయితే సుమారు 200 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు భూ సేకరణ ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ హైవేకు సంబంధించి ఆదేశాలు ఇంకా రాలేదని.. ఒకవేళ వస్తే కనుక డీపీఆర్ రెడీ చేస్తామంటున్నారు అధికారులు. ఈ ప్రాంతంలో అటవీ, తీరప్రాంత, జిరాయితీ, స్థలాలు ఎంత అవసరమో గుర్తిస్తామన్నారు.శ్రీకాకుళం జిల్లా కొత్త అందాలను సంతరించుకోనుంది. పోర్టు నిర్మాణం, మూలపేట పారిశ్రామిక క్లస్టర్‌కు ఈ రహదారి చాలా ముఖ్యం కానుంది. బారువ బీచ్ ఫెస్టివల్ తర్వాత, తీరాన్ని గోవా లాగా మార్చడానికి ప్లాన్ చేస్తున్నారు. గ్రీన్ ఫీల్డ్ రహదారి వస్తే, ఇచ్ఛాపురం వరకు టూరిజం అభివృద్ధి చెందుతుందని నిపుణులు అంటున్నారు. మూలపేట నుండి భోగాపురం ఎయిర్ పోర్ట్ మీదుగా విశాఖపట్నం వరకు రోడ్డు నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూలపేట ఇండస్ట్రియల్ ఏరియాకు ఈ రోడ్డు చాలా ఉపయోగపడుతుంది. ఇది ఒక అందమైన హారంలా ఉంటుందని చెబుతున్నారు. బారువ బీచ్ ఫెస్టివల్ అయిపోయింది.. ఇప్పుడు ఆ బీచ్‌ని గోవా బీచ్ లాగా మార్చాలని చూస్తున్నారు.భోగాపురం ఎయిర్ పోర్ట్ ద్వారా విశాఖపట్నం వరకు ఈ రోడ్డును నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నారు.మరోవైపు మూలపేట పోర్టు పరిధిలో అమెరికాకు చెందిన ఎగ్జాంబిల్ కంపెనీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ పాలీఇథలీన్ పరిశ్రమను 1,250 ఎకరాల్లో రూ.83,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. గతవారం ఆ సంస్థ ప్రతినిధులు అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆర్డీవో ప్రభుత్వం సంస్థకు కల్పించే సౌకర్యాలను వివరించారు. మూలపేట పోర్టుకు రైలు, రోడ్డు రవాణా సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. పోర్టు ఆవశ్యకతను కూడా వివరించారు.


## స్వర్ణలత 'రంగం' భవిష్యవాణి.. ఈ ఏడాది అమ్మవారు ఏం చెప్పారంటే..?

హైదరాబాద్: సికింద్రాబాద్ లష్కర్ బోనాల్లో కీలక ఘట్టం రంగం కార్యక్రమంలో అమ్మవారు భవిష్యవాణి వినిపించారు. మాతంగి స్వర్ణలత పచ్చి కుండపై నిలబడి అమ్మవారి భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని చెప్పారు. అగ్ని ప్రమాదాలు, మహమ్మారి వెంటాడుతుందని జాగ్రత్తగా ఉండాలని భవిష్యవాణి వినిపించారు.తెలంగాణ ప్రజల ఆత్మాభిమానానికి, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి బోనం సమర్పించారు. డప్పు సప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, తీన్మార్ డ్యాన్సులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భక్తులు తమ సంప్రదాయ దుస్తుల్లో డప్పుల తాళాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అమ్మవారిని కీర్తించారు. ముఖ్యంగా శక్తి స్వరూపులైన పోతరాజులు కొరడాలతో తమను తాము కొట్టుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు.బోనాల పండుగలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు.ఇక సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతరలో రెండో రోజైన నేడు (జులై 14) ఉజ్జయిని ఆలయంలో పవిత్రమైన రంగం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి భక్తురాలైన మాతంగి స్వర్ణలత పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి వినిపించారు. . 'నా భక్తులు ఇచ్చిన కానుకలు సంతోషంగా అందించాం. కానీ ప్రతి ఏడాది మీరు ఏదో ఒక ఆటంకం చేస్తూనే ఉంటారు. నేను చెబుతూనే ఉంటాను. మీరు మాత్రం నన్ను లెక్కచేయరు. నా కోరిక నెరవేర్చటం లేదు. నా బిడ్డల్ని కడుపులో పెట్టుకొని నేను కాపాడుకుంటున్నా. నాకు పూజలు సక్రమంగా జరిపించాలి. నేను కన్నెర్రజేస్తే రక్తం కక్కుకొని చస్తారు. కాలం తీరితే అందరూ తప్పనిసరిగా అనుభవించాల్సిందే. నా రాష్ట్రాన్ని, నా దేశాన్ని కాపాడే బాధ్యత నాది. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుంది. అగ్ని ప్రమాదాలు కూడా



జరుగుతాయి. ముందే హెచ్చరిస్తున్నా. ఈ ఏడాది వర్షాలు తప్పక కురుస్తాయి. పాడి పరిశ్రమ కూడా సమృద్ధిగా ఉంటుంది. మీరు ఐదు వారాలు పప్పు బెల్లాలతో సాక పోయండి. నన్ను ఆనంద పరచండి. మీరు కోరిందల్లా కొంగు బంగారం చేసే మహంకాళిని నేను. ' అని అమ్మవారు భవిష్యవాణి వినిపించారు.

## తిరుమల శ్రీవారిసేవలో 27 ఏళ్లుగా.. రూపాయి తీసుకోకుండా ఉచితంగా.. ఓ భక్తుడి కథ, ఇంతకీ ఎవరీ మణి!



తిరుపతి: తిరుపతికి చెందిన పరదాల మణి 27 ఏళ్లుగా శ్రీవారికి పరదాలు సమర్పిస్తూ తన భక్తిని చాటుకుంటున్నారు. ఏటా నాలుగుసార్లు ప్రత్యేక రోజుల్లో పరదాలు ఇవ్వడం ఆయన ఆనవాయితీ. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా మణి కాలినడకన తిరుమలకు చేరుకుని దేవస్థానం అధికారులకు పరదాలు అందజేశారు. ఆయన తయారుచేసిన పరదాలు గర్భాలయం, రాములవారి మేడలో అలంకరిస్తారు. టైలర్‌గా జీవితం ప్రారంభించిన మణి, శ్రీనివాసుడి పిలుపుతో ఈ సేవకు అంకితమయ్యారు.తిరుమల శ్రీవారికి భక్తుడు.. ఎన్నో ఏళుగా ఆ వెంకన్న స్వామి సేవలో తరిస్తున్నారు. ఆయనే తిరుపతికి చెందిన పరదాల మణి అనే భక్తుడు.. 27 ఏళ్లుగా శ్రీవారికి పరదాలు ఇస్తున్నారు. ఆయన ఏటా నాలుగు సార్లు శ్రీవారికి ప్రత్యేక రోజుల్లో పరదాలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నెల 15న తిరుమలలోని శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. దీని కోసం పరదాల మణి సోమవారం తిరుమలకు కాలినడకన చేరుకున్నారు. ఆయన దేవస్థానం అధికారులకు పరదాలు, కురాళాలు అందించారు.మణి 27 ఏళ్లుగా శ్రీవారిపై తన భక్తిని చాటుకుంటున్నారు. ప్రతి ఏట నాలుగు సార్లు శ్రీవారికి పరదాలు ఇవ్వడం ఆయన ఆనవాయితీతాగా వస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా ఈ పరదాలను సమర్పిస్తారు. ఈ మేరకు జులై 15న మంగళవారం జరిగే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం తర్వాత ఈ పరదాలను గర్భాలయం, రాములవారి మేడ, వెండి వాకిలి, ఏకాంత సేవ జరిగే ప్రదేశాలలో అలంకరిస్తారు. ఈ సారి కూడా మణి ప్రత్యేకంగా శ్రీవారి నేత్ర దర్శనం పరదాలను తయారు చేశారు. అంతేకాకుండా సిరులు కురిపించే శ్రీమహాలక్ష్మి, శంకు, చక్రాలు, పూర్ణకుంభం, గజ వాహనంపై తిరునామం, తామర పుష్పం వంటి డిజైన్లతో పరదాలను రూపొందించారు మణి.తిరుమల శ్రీవారికి పరమ భక్తుడు, టైలర్‌గా జీవితం ప్రారంభించి, వృత్తినే ఇంటి పేరుగా మార్చుకున్నారు మణి. ఆయన శ్రీనివాసుడి పిలుపుతో వైకుంఠనాధుడికి పరదాలు సమర్పించే భాగ్యం పొందాడు. 1999లో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో హుండీ ఏర్పాటు చేసే అవకాశం వచ్చింది. మొదటిసారిగా ఆయన బట్టలతో హుండీని తయారు చేశాడు. దీంతో ఆలయ అధికారుల మన్ననలు పొందాడు. చిన్నప్పటి నుంచి మణికి తిరుమల వెంకన్నపై ఎంతో భక్తి ఉండేది. అందుకే వారంలో మూడు రోజులు నడిచి వెళ్లేవాడినని చెబుతున్నారు. ప్రదక్షిణలు చేస్తూ స్వామి సేవలో తరించే అవకాశం ఇవ్వమని కోరుకునేవాడు.గత 27 ఏళ్లుగా మణి శ్రీవారి ఆలయానికి పరదాలు అందిస్తున్నారు. ఆయన ఏడాదికి నాలుగు సార్లు పరదాలు తయారు చేసి ఇస్తున్నారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ముందు రోజు వీటిని టీటీడీకి అందజేస్తారు. ఇలా ఆయనకు "పరదాల మణి"గా పేరు వచ్చింది. మణి తయారు చేసిన పరదాలు చాలా ప్రత్యేకమైనవి. గర్భగుడిలో జయవిజయ ద్వారపాలకుల దగ్గర ఈ పరదాలు ఉంటాయి. గరుడ వాహనంపై ఉన్న శ్రీ వేంకటేశ్వరుడు, కామధేనువు బొమ్మలు పరదాలపై ఉంటాయి. పైన శ్రీ పద్మావతి, లక్ష్మీదేవి అమ్మవార్ల బొమ్మలు కూడా ఉంటాయి. శ్రీవారి తిరునామం కూడా పరదాలపై ఉంటుంది. రాముల వారి మెడలో శ్రీ లక్ష్మి దేవి అమ్మవారి ప్రతిమను అమర్చారు. ఐరావతం, శంఖు చక్రాలు కూడా ఉన్నాయి. కులశేఖర పడి వద్ద పద్మావతి అమ్మవారు, తిరునామం వచ్చేలా పరదాలను రూపొందించారు. అలా మణి ఎంతో భక్తితో స్వామివారికి పరదాలు సమర్పిస్తున్నారు.ప్రతి ఏటా తిరుమల శ్రీవారికి మూడు రకాల పరదాలు, రెండు కురాళాలు నాలుగు సార్లు సమర్పించడం చాలా సంతోషంగా ఉందని పరదాల మణి చెబుతున్నారు. స్వామి వారి గర్భాలయానికి, రాముల వారి మెడకు, జయవిజయ ద్వారాలకు ఈ పరదాలు, కురాలాలు సమర్పిస్తారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ముందు వీటిని సిద్ధం చేస్తానన్నారు. ఈ మేరకు పరదాలు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంకు ముందు వచ్చే సోమవారం నాడు సిద్ధం చేసుకుంటానని.. ఆరోజు కాలినడకన తిరుమలకు చేరుకొని పవిత్ర పుష్కరిణిలో స్నానం చేసి.. వరాహ స్వామిని దర్శనం చేసుకుని స్వామి వారికి పరదాలు, కురాలాలు అందిస్తానంటున్నారు.ఆ వెంకన్న తనను ఇలా నడిపించి ఈ భాగ్యాన్ని కల్పిస్తున్నారంటున్నారు మణి. తన ప్రాణం ఉన్నంత వరకూ స్వామి వారి సేవలోనే గడుపుతానంటున్నారు.

# బొబ్బిలి వీణకు అరుదైన గుర్తింపు.. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్‌గా ఎంపిక



చారిత్రక బొబ్బిలి వీణకు అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద బొబ్బిలి వీణ ఎంపిక అయ్యింది. ఈ అవార్డును విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జులై 15న ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు.బొబ్బిలి వీణ సరస్వతి వీణగా ప్రసిద్ధి గాంచింది. ఈ సంగీత వాద్యాన్ని దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ గౌరవంగా చూస్తారు. వీణ నిర్మాణంలో ఉపయోగించే పనస మరియు సంపంగి చెక్కలతో తయారుచేయడం ఈ వీణ యొక్క ప్రత్యేకత. ఇక్కడ తయారయ్యే గిఫ్ట్ వీణలు కూడా విశేషంగా ఆదరణ పొందుతున్నాయి. వీటిని జ్ఞాపికలుగా ప్రసిద్ధ వ్యక్తులకు బహూకరించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. బొబ్బిలి వీణ ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక గౌరవాలను సంపాదించింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ వీణను చూసి అభినందించగా, జి-20 సదస్సు, విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ వంటి ముఖ్యమైన కార్యక్రమాల్లో వీణ ప్రదర్శనలు ప్రపంచానికి పరిచయం అయ్యాయి. బొబ్బిలి వీణ చిత్రంతో పోస్టల్ స్టాంపులు, నాణేలు కూడా ముద్రించబడ్డాయి. వీణలు ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి అవుతుండటంతో ఈ హస్తకళకు మంచి మార్కెట్ ఏర్పడింది.వీణ తయారీ ప్రధానంగా బొబ్బిలి పట్టణానికి సమీపంలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతుంది. ఈ గ్రామంలోని దాదాపు పలు కుటుంబాలు బొబ్బిలి రాజుల కాలం నుంచి వీణ తయారీలో నిమగ్నమై జీవనం కొనసాగిస్తున్నాయి. గతంలో వీణ తయారీకి వినియోగించే పనస కలప కొరత ఏర్పడిన నేపథ్యంలో కలప కొరతను అధిగమించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పనస చెట్ల సాగును పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది ఈ కళను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. ఓడీఓపీ కింద లభించిన ప్రస్తుత గుర్తింపు బొబ్బిలి వీణ ఖ్యాతిని దేశవ్యాప్తంగా మరింతగా పెంచనుంది. సంస్కృతి, సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్న బొబ్బిలి వీణ, భారతీయ కళా సంపదకు గొప్ప ప్రతీకగా నిలుస్తోంది. ఇప్పుడు ఓడీఓపీ అవార్డు రూపంలో వచ్చిన ఈ గౌరవం, ఈ కళను భవిష్యత్ తరాలకి మరింత చేరువ చేయనుంది.

# విద్యార్థులుగా మారిన నేతలు..! బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ మైమరిచిపోయారు..

వాళ్లంతా ప్రజాప్రతినిధులు.. అందులోనూ ఒకరు రాష్ట్రానికి డిప్యూటీ సీఎం, మరో ముగ్గురు కీలక శాఖల మంత్రులు. ఇంకొకరైతే ఆ నియోజక వర్గానికి ఎమ్మెల్యే. అయితేనేం వారంతా మళ్లీ కాలేజీ రోజుల్లోకి వెళ్లిపోయారు. నిత్యం క్షణం తీరిక లేకుండా రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలతో బిజీబిజీగా గడిపే ఆ ఐదుగురు ఆ కళాశాలలో విద్యార్థులుగా మారి ఆనందంగా గడిపారు. ఆ గంట పాటు విద్యార్థులుగా మారిపోయారు. విద్యార్థుల్లా బెంచీల మీద కూర్చుని గతాన్ని నెమరేసుకున్నారు. వారు ఎవరో కాదు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు.మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా లక్షెట్టిపేటలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వీరంతా లక్షెట్టిపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించి నూతనంగా నిర్మించిన లక్షెట్టిపేట ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఇదిగో ఇలా సందడి చేశారు. లక్షెట్టిపేటలో రూ. 10.20 కోట్లతో నిర్మాణామైన ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల తాజాగా ప్రారంభ కాగా, ఆ కళాశాలను సందర్శించారు. అక్కడి బెంచీలను చూసిన డిప్యూటీ సీఎం విక్రమార్క వాటిపైనే కూర్చున్నారు.

# రక్తమోడిన రోడ్డు.. 8 మంది మృతి!




అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఇసుకపల్లి నుంచి మామిడికాయల లోడుతో రైల్వేకోడూరు మార్కెట్ యార్డుకు వెళుతున్న ఐచర్ వాహనం అన్నమయ్య జిల్లాలోని పుల్లంపేట మండలం రెడ్డిపల్లి లోని చెరువు కట్ట వద్ద ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ఘటనలో లారీలో ఉన్న మొత్తం 22 మందిలో ఏడుగురు స్పాట్లో చనిపోగా ఒక వ్యక్తి రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. లారీలో ఉన్న వారిలో శెట్టిపల్లికు చెందిన 19 మంది కూలీలు వారితో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు.డ్రైవర్ టర్నింగ్ తీసుకునే సమయంలో ఒక్కసారిగా లారీ టర్న్ చేయడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు గాయపడిన కూలీలు చెబుతున్నారు. గాయపడిన వారిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఆరుగురు కూలీలకు, ఇద్దరు చిన్నారులకు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గురైన లారీ డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన అధికారులు లారీ కింద ఉన్న మృతదేహాలను, క్షతగాత్రులను బయటకు తీయడానికి వెంటనే అక్కడికి జెసిబి ను రప్పించి లారీని పైకి లాగి సహాయక చర్యలు చేపట్టారు.మృతులంతా రైల్వే కోడూరు మండలం శెట్టిపల్లె గ్రామంలోని హరిజనవాడకు చెందిన వారిగా గుర్తించారు. అయితే చనిపోయిన వారిలో ఒకే కుటుంబానికి చెందినవారు భార్యాభర్త కూడా ఉన్నారు. మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. లారీ డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతదేహాలను రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# అమరావతిలో రూ.2,200 కోట్లతో బిట్స్ క్యాంపస్ ఏర్పాటు.. అధికారికంగా ప్రకటించిన కేఎమ్ బిర్లా!



అమరావతి :: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలకు వేదికగా మారుతోంది. ప్రఖ్యాత విద్యాసంస్థ బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) తన క్యాంపస్‌ను రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అమరావతిలో బిట్స్ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార మంగళం బిర్లా ప్రకటించారు. రూ. 2వేల కోట్ల పెట్టుబడితో, డిజిటల్ ఫస్ట్ ఆపరేషన్స్‌తో, ఏఐ, ఐఓటి ఇంటిగ్రేట్ క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. 7000 మంది విద్యార్థులు చదువుకునే విధంగా ఈ క్యాంపస్ నిర్మిస్తామని ఆయన అన్నారు.

**7,000 మంది విద్యార్థులకు చదువుకునేలా క్యాంపస్..**

ఈ ం క్యాంపస్‌ను 7,000 మంది విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా నిర్మించబోతున్నట్టు ఆయన తెలిపారు. ఇది తెలుగురాష్ట్రాల్లో అత్యున్నత విద్యకు మార్గదర్శకంగా మారుతుందని ఆయన అన్నారు. అమరావతిలో ఇలాంటి శాస్త్రీయ, సాంకేతిక విద్యా సంస్థల ఏర్పాటు రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకి ప్రపంచ స్థాయి అవకాశాలను కల్పించడమే ఈ క్యాంపస్ లక్ష్యమని ఆయన తెలిపారు.అయితే రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న ఈ బిట్స్ విశ్వవిద్యాలయానికి ఇప్పటికే హైదరాబాద్, గోవా దుబాయ్‌లో పలు క్యాంపస్‌లు ఉండగా తాజాగా అమరావతిలోనూ బిట్స్ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు బిర్లా ఛైర్మన్ కుమార మంగళం బిర్లా ప్రకటించారు. అయితే అమరావతిలో 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్‌ను నిర్మించేందుకు బిట్స్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.ఈ అంశంపై ఇప్పటికే బిట్స్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంలో చర్చలు కూడా జరిపినట్టు తెలుస్తోంది.వెంకటపాలెంలోని బైపాస్ వద్ద క్యాంసర్ ఏర్పాటుకు స్థలాన్ని కూడా చూశారు. అయితే గతంలో ఇక్కడ స్థలాన్ని పరిశీలించిన బిట్స్ ప్రతినిధులు అమరావతిలో తమ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలతలను వారి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. దీనిపై తమ ప్రతినిధులతో చర్చించిన ఛైర్మన్ కుమార మంగళం బిర్లా తాజాగా అమరావతిలో బిట్స్ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

# డోంట్ వర్రీ.. డెబిట్ కార్డు లేకుండానే ఈజీగా క్యాష్ విత్ డ్రా.. ఎలాగో తెలుసా..

అందుబాటులో డెబిట్ కార్డు లేకపోయినా నగదును విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని ఆర్బీఐ కల్పిస్తోంది. గతంలో నగదు కోసం బ్యాంకులకు వెళ్లి ఖాతా నుంచి విత్ డ్రా చేసుకునే వాళ్ళు.. ఆధునిక టెక్నాలజీ సహాయంతో నగదు విత్ డ్రా కోసం బ్యాంకర్లు ఏటీఎంలను ఏర్పాటు చేశాయి. పదేళ్ల క్రితం వరకు నగదు విత్ డ్రా చేసుకోవాలంటే డెబిట్ కార్డుతో ఏటీఎం దగ్గరి వెళ్లాల్సి వచ్చేది. ఇటీవల మొబైల్ యాప్ ఆధారిత పేమెంట్స్ (యూపీఐ) డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో చాలామంది లావాదేవీలను ఆన్ లైన్ చెల్లింపులే చేస్తున్నారు. అయినా.. ఒక్కోసారి నగదు అవసరం రావచ్చు. ఆ సమయంలో ఏటీఎంకు వెళ్లి డెబిట్ క్యాష్ విత్ డ్రా చేసుకోవాలంటే డెబిట్ కార్డు తప్పనిసరి. అయితే డెబిట్ కార్డు అందుబాటులో లేకపోతే మాత్రం క్యాష్ విత్ డ్రా చేసుకోవడం కష్టంగా ఉండేది. కానీ ఆర్బీఐ వినియోగదారులకు కొత్త అవకాశాన్ని కల్పించింది. డెబిట్ కార్డు లేకుండానే ఏటీఎం వద్దకెళ్లి మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని కల్పించింది.

**యూపీఐ ఫీచర్ ద్వారా క్యాష్ విత్ డ్రాకు అవకాశం..**




ఏటీఎంల వద్ద డెబిట్ కార్డు రహిత లావాదేవీలను నిర్వహించుకునేందుకు ఆర్బీఐ వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం ఏటీఎం నుంచి క్యాష్ విత్‌డ్రా చేసేందుకు యూపీఐ ఫీచర్‌ను వినియోగించుకోవచ్చు. ఏటీఎంల వద్ద డెబిట్ కార్డు రహిత లావాదేవీలు పూర్తి చేయొచ్చు. మొబైల్ యాప్స్.. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యాప్‌ల సాయంతో డెబిట్ కార్డు లేకున్నా మనీ విత్ డ్రా చేసుకోవచ్చు. యూపీఐ క్యూఆర్ కోడ్ స్కాన్ ఆధారంగా డెబిట్ కార్డు లేకుండా నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు.ఏటీఎంల వద్ద డెబిట్ కార్డు రహిత లావాదేవీల కోసం.. తొలుత ఏటీఎం స్క్రీన్‌పై యూపీఐ కార్డ్‌లెస్ క్యాష్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత విత్‌డ్రా చేయాలనుకుంటున్న నగదు మొత్తాన్ని ఎంపిక చేసుకోవాలి. విత్ డ్రా సెక్షన్‌లో క్యూఆర్ కోడ్ ఆప్షన్ మీద క్లిక్ చేస్తే తాత్కాలిక క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది. ఫోన్‌లోని బ్యాంకు యూపీఐ ఆధారిత యాప్‌తో దాన్ని స్కాన్ చేయాలి. యూపీఐ పిన్‌ను యాప్‌లో ఎంటర్ చేయాలి. ఆతరువాత ఏటీఎం నుంచి డబ్బులు బయటకు వస్తాయి. నగదు విత్‌డ్రా అయినట్లు సెల్‌ఫోన్‌కు మెసేజ్ కూడా వస్తుంది.యూపీఐ కార్డ్‌లెస్ విత్‌డ్రా లావాదేవీలపై రోజుకు కొన్నింటిపై కొన్ని బ్యాంకులు పరిమితులు విధించాయి. యూపీఐ కార్డ్‌లెస్ విత్‌డ్రా లావాదేవీల ఏటీఎంను భువనగిరి పట్టణంలో తొలిసారిగా ఏర్పాటు చేశారు. హితాచీ మనీస్పాట్ ఏటీఎం పేరుతో జగదేవ్‌పూర్ రోడ్డులో ఆవిష్కరించారు. క్రమంగా వీటిని రద్దీ ఏరియాలు, టూరిస్ట్ ప్రాంతాలకు విస్తరించనున్నట్లు కంపెనీ నిర్వాహకులు తెలిపారు.

# హైదరాబాద్ జీడిమెట్లలో కల్తీ కల్లు కలకలం

హైదరాబాద్: మనుషులు చనిపోయినా కల్లుకాంపౌండ్ నిర్వాహకులు కనికరం కలగడం లేదు. అధికారులు కాంపౌడ్‌లు సీజ్ చేసిన కళ్లు తెరవడం లేదు. అరెస్టులు చేసినా అదో లెక్క కాదంటున్నారు. ఇష్టారీతిన కల్తీ కల్లును అమ్మేస్తున్నారు. కూకట్ పల్లి కల్తీ కల్లు ఘటన కల్లోలం రేపుతుండగానే నగరంలో మరో చోట కల్తీ కల్లు ఘటన ఇద్దరి ప్రాణాల మీదకు తెచ్చింది. జీడిమెట్ల రామ్‌రెడ్డి నగర్‌లో భార్యభర్తలు కల్తీకల్లు సేవించారు. వెంటనే అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రికి తరలించారు. రెండురోజుల క్రితం కూతురు దగ్గరకు వచ్చిన లచ్చిరాం దంపతులు.. రామ్‌రెడ్డినగర్‌లోని కల్లు దుకాణంలో కల్తీ కల్లు తాగి ఆస్పత్రి పాలయ్యారు.మరోవైపు కల్తీ కల్లు ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. తెలంగాణ వ్యాప్తంగా కల్లు దుకాణాల్లో ఎక్సైజ్ శాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. అన్ని జిల్లాల ఎక్సైజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్. కల్తీ కల్లు కాంపౌండ్ నిర్వహణ కల్లు వినియోగం అమ్మకాల్లో జరుగుతున్న తప్పిదాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. కల్లు కాంపౌండ్లపై ఎక్సైజ్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. కల్లు విక్రయించే నిర్వాహకులపై గట్టి నిఘా పెట్టాలని ఎక్సైజ్ సిబ్బందిని ఆదేశించారు కమిషనర్. హైదరాబాద్ కల్తీ కల్లు ఘటనలో బాధితులకు నిమ్స్, గాంధీ ఆస్పత్రుల్లో చికిత్స కొనసాగుతుంది. నిమ్స్‌లో 30 మంది, గాంధీ ఆసుపత్రిలో 18 మందికి చికిత్స పొందుతున్నారు. నిమ్స్ నుంచి నిన్న ఐదుగురు బాధితులు డిశ్చార్జ్ అయ్యారు. గాంధీ ఆస్పత్రిలో నలుగురికి డయాలసిస్ కొనసాగుతుంది. మిగిలిన 14 మంది బాధితుల పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు చెప్తున్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు



మంత్రి దామోదర రాజనర్సింహ. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు, డాక్టర్లకు మంత్రి సూచించారు.

# హైదరాబాద్‌లో మిస్సైన ఆర్మీ జవాన్... శ్రీశైలం డ్యామ్ సమీపంలో అతడి కారు, మొబైల్

హైదరాబాద్: ఆర్మీ జవాన్ భార్య అనారోగ్యం పాలవడంతో అతడికి సెలవు దొరకలేదు. అయినా ఊరికి వచ్చి ఆమెకు శస్త్రచికిత్స చేయించాడు. విధులకు తిరిగి వెళ్తూ అతడ బంధువుకు ఫోన్ చేసి తన గురించి వెతకొద్దని చెప్పి అదృశ్యమయ్యాడు. రెండు రోజుల కింద ఇది జరిగింది. శ్రీశైలం డ్యామ్ దగ్గర అతని కారు, ఫోన్ కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. సెలవు ఇవ్వకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడా అనే అనుమానాలు ఉన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలిస్తున్నారు.ఆర్మీ జవాన్ .. తన భార్య అనారోగ్యానికి గురికావడంతో సెలవు కోసం దరఖాస్తు చేశాడు. అయితే, ఉన్నతాధికారులు అతడి దరఖాస్తును తిరస్కరించినా.. ఊరికి వచ్చి ఆమెకు సర్జరీ చేయించాడు. అనంతరం డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి బయలుదేరాడు. తర్వాత తన బంధువుకు ఫోన్ చేసి తనకోసం వెతకొద్దని, పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోమని చెప్పి.. ఫోన్ కట్ చేశాడు. అప్పటి నుంచి అతడి ఆచూకీ తెలియకుండాపోయింది. దీంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైన అతడి కోసం గాలిస్తోంది. చివరికి అతడి కారు, మొబైల్ ఫోన్ శ్రీశైలం డ్యామ్ సమీపంలో గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామానికి చెందిన




నవీన్ ఆర్మీలో జవాన్‌గా పనిచేస్తున్నాడు. అతడు రోజులుగా కనిపించడం లేదు. డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి వెళ్ళిన నవీన్, శ్రీశైలం వైపు కారులో వెళ్ళినట్లు సమాచారం.ఆయన భార్యకు అనారోగ్యం కారణంగా నవీన్ సెలవు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఉన్నతాధికారులు సెలవు ఇవ్వలేదు. అయినా నవీన్ ఊరికి వచ్చి, భార్యకు శస్త్ర చికిత్స చేయించాడు. ఆ తరువాత హైదరాబాద్ నుంచి తిరిగి వస్తూ, డ్యూటీకి వెళ్లకుండా శ్రీశైలం వైపు వెళ్ళాడు. శ్రీశైలం డ్యాం దగ్గర నుంచి నవీన్ తన బంధువుకు ఫోన్ చేసి.. "నా కోసం వెతకవద్దు. పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోండి' అని చెప్పాడు. ఆ తరువాత డ్యాం దగ్గర కారులో పురుగుల మందు సీసా, మొబైల్ ఫోన్ వదిలి వెళ్ళిపోయాడు.నవీన్ కనిపించకుండా పోవడంతో, ఆయన బంధువులు ఈగలపెంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని, నవీన్ కోసం వెతుకుతున్నారు. ఈ ఘటన గిరిపురం గ్రామంలో విషాదాన్ని నింపింది. సెలవు దొరక్కపోవడంతో, మనస్తాపానికి గురై ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, గాలింపు చర్యలు చేపట్టారు. నవీన్ ఏమయ్యాడు? అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ సంఘటన ఆర్మీలో పనిచేసే ఉద్యోగుల ఒత్తిడి గురించి చర్చకు దారితీసింది. విధుల్లో ఎదురయ్యే మానసిక ఒత్తిడిపై దృష్టి పెట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# Election Commission of India To Revise Voters List Nationwide From Next Month

The Election Commission of India (ECI) is gearing up for a potential nationwide special intensive revision (SIR) of electoral rolls next month. This follows the Supreme Court's recent endorsement of the SIR as a "constitutional mandate," allowing its continuation in Bihar. The ECI aims to ensure accurate voter lists by revising them across all states.Some state Chief Electoral Officers (CEOs) have already begun updating their voters' lists. For instance, Delhi's CEO website displays the 2008 list from the last intensive revision. Similarly, Uttarakhand's 2006 electoral roll is now available online. These past revisions serve as benchmarks for the upcoming exercise.The ECI plans to scrutinise electoral rolls to identify and remove illegal foreign migrants by verifying their birthplaces. This initiative gains importance amid ongoing efforts to address illegal migration issues in several states, including those involving individuals from Bangladesh and Myanmar.Bihar is set for elections this year, while Assam, Kerala, Puducherry, Tamil Nadu, and West Bengal will hold Assembly polls in 2026. The timing of the SIR aligns with these electoral events, ensuring updated and accurate voter lists are in place before voting commences.The Supreme Court's decision came after opposition parties challenged the SIR process, arguing it might disenfranchise eligible voters. Despite these concerns, the court upheld the ECI's authority to proceed with the revision in Bihar. The final decision on a nationwide rollout will be made after July 28 when the Bihar case returns to court.Most states conducted their last intensive revisions between 2002 and 2004. The ECI uses Bihar's 2003 voters' list as a reference point for its current efforts. This historical context helps establish cut-off dates for updating electoral rolls across different regions.An official hinted that post-July 28, a comprehensive plan for a nationwide SIR could be finalised based on court proceedings. This strategic move aims to enhance voter registration accuracy and integrity throughout India.

# Jobs Alert! Bihar CM Nitish Kumar Promises One Crore Jobs By 2030



Bihar Chief Minister Nitish Kumar has announced a significant plan to create government jobs and employment opportunities for one crore youth by 2030. This ambitious target is double the previous goal set for the 2020-2025 period. The announcement comes as Bihar gears up for assembly elections expected later this year, tentatively in October or November.Highlighting past achievements, Nitish Kumar stated that Bihar is on track to meet its current goal of generating employment for 50 lakh youth. So far, 10 lakh government jobs have been provided, and nearly 39 lakh individuals have found employment through various state initiatives.To achieve the new target by 2030, Kumar emphasised the importance of creating more job opportunities in the private sector, particularly in industrial areas. He announced the formation of a high-level committee to oversee the planning and implementation of this employment expansion.The Chief Minister also reflected on Bihar's employment journey since 2005, noting that over 8 lakh government jobs were provided between 2005 and 2020. This reiterates his longstanding commitment to youth employment and empowerment in the state.

Skill Development University Announced

Nitish Kumar unveiled plans for Jananayak Karpoori Thakur Skill University under the Saat Nischay initiative. This university aims to boost skill development by connecting youth with self-employment opportunities and industry-relevant training.

In another announcement aimed at easing travel for migrants from Bihar during festivals, Nitish Kumar revealed plans to introduce nearly 300 inter-state buses. These buses will operate on routes connecting states like Uttar Pradesh, West Bengal, Punjab, Haryana, and Delhi.

Migrant Convenience During Festivals


The new fleet will include 75 air-conditioned and 74 deluxe buses, with a budget of ?105.82 crore approved by the state cabinet on June 24. Additionally, 150 more AC buses will be introduced under a public-private partnership model.In a social media post, Kumar highlighted the challenges faced by Bihar residents travelling home for festivals such as Chhath Puja, Holi, Diwali, and Durga Puja. He noted that this bus service would provide critical support during peak festive traffic.CM Nitish also mentioned that the state government would request the Centre to operate additional special trains during these festivals to further ease travel burdens on returning residents.

# Normalisation Of India-China Ties Can Produce Beneficial Outcomes: Jaishankar In Beijing



External Affairs Minister S Jaishankar on Monday informed Chinese Vice President Han Zheng that the resumption of the Kailash Mansarovar Yatra is "widely appreciated in India" and extended New Delhi's support for Beijing's presidency of the Shanghai Cooperation Organisation (SCO).The Indian minister is on a two-day visit to China, his first visit since the Galwan clash in eastern Ladakh in 2020."India supports a successful Chinese presidency at the SCO. Excellency, our bilateral relationship, as you have pointed, has been steadily improving since the meeting between Prime Minister Modi and President Xi Jinping in Kazan last October. I am confident that my discussions in this visit will maintain that positive trajectory." Jaishankar said in his opening remarks.He said, "We have marked, Excellency, the 75th anniversary of the establishment of our diplomatic relations. The resumption of the Kailash Mansarovar Yatra is also widely appreciated in India. Continued normalization of our ties can produce mutually beneficial outcomes."Kailash Mansarovar Yatra, revered for its religious value, cultural significance, scenic beauty, and natural environment, is undertaken by several pilgrims annually. It holds religious importance for Hindus, Jains, and Buddhists.The Kailash Mansarovar Yatra, organized annually by the Government of India between June and September, takes place via two official routes: the Lipulekh Pass in Uttarakhand (since 1981) and Nathu La Pass in Sikkim (since 2015). Following the COVID-19 and the military standoff between India and China, the Yatra had been suspended.India had raised the resumption of the Yatra during its diplomatic talks with China.During his meeting with Han Zheng, Jaishankar emphasized the importance of candid dialogue between India and China. He said, "The international situation, as we meet today, Excellency, is very complex. As neighboring nations and major economies, an open exchange of views and perspectives between India and China is very important. I look forward to such discussions during this visit."After the talks, Jaishankar shared on X, "Pleased to meet Vice President Han Zheng soon after my arrival in Beijing today. Conveyed India's support for China's SCO Presidency. Noted the improvement in our bilateral ties. And expressed confidence that discussions during my visit will maintain that positive trajectory."Jaishankar is also scheduled to meet his Chinese counterpart, Wang Yi, for a bilateral meeting on Monday.Jaishankar and Wang Yi last met in February on the sidelines of a G20 meeting in Johannesburg, where both sides emphasized the need for "mutual trust and support." He will also attend the SCO Foreign Ministers' Meeting in Tianjin on July 15.His visit follows that of Defence Minister Rajnath Singh and National Security Advisor Ajit Doval, who travelled to China in June for SCO meetings .Wang Yi is also expected to visit India next month to meet NSA Ajit Doval as part of the Special Representatives (SR) mechanism, which aims to address the longstanding boundary dispute.The Galwan Valley standoff in 2020 was the most severe border clash in over four decades, leading to casualties on both sides and pushing relations to a historic low.The revival of the SR dialogue and other engagement channels was reportedly agreed upon during a brief interaction between Prime Minister Narendra Modi and Pres ident Xi Jinping at the Kazan summit in Russia in October last year. Among the positive developments since then is the resumption of the Kailash Mansarovar Yatra after nearly five years.Meanwhile, the Chinese embassy in New Delhi on Sunday said that The succession of the Tibetan spiritual leader the Dalai Lama is a "thorn" in China-India ties. "In reality, [the] Xizang-related issue is a thorn in China-India relations and has become a burden for India," Yu Jing, a Chinese embassy spokesp erson, posted on X, referring to "Xiza ng", the Chinese name for Tibet.

# Superman Worldwide: Why Donald Trump Getting Trolled?




As we all know a new film from the super famous Superman franchise released in theatres worldwide today on July 11. This happens to be one of the most anticipated English films from Hollywood cinema in recent times.On the occasion of the release of this new Superman film, strangely enough, the President of the United States, Donald Trump is getting trolled on social media and here's a look at the strange connection between the same.Incidentally, on the occasion of the release of the Superman film, the White House, Twitter, a picture of Donald Trump in a look that closely resembles that of superman. The hidden implication here is the Donald Trump is the superman of the United States and his legacy will reign supreme.However, this com edit of Donald Trump in the look of superman is now getting wildly trolled on social media as people are finding it hilarious. Many people are passing sarcastic comments on how Donald Trump can even be compared to the epic Superman character.Many people are commenting that Trump is absolutely torturing and tormenting many people in the name of immigration policies, and he is not even remotely close to being the Superman character. More importantly, the fact that the White House had the audacity to tweet this picture from their official Twitter handle has become a part of discussion.

# What Happened To Indian Crashed Flight? Official Details Here

It is already known that a sad aeroplane accident in Ahmedabad climbed over 240 lives, and it is one of the most horrifying plane crashes in recent years. A preliminary report by the Aircraft Accident Investigation Bureau (AAIB) has revealed shocking details about the Air India plane crash in Ahmedabad on June 12, 2025.According to the report, both engines of the aircraft lost power because the fuel supply was suddenly cut off just after takeoff. The switches that control fuel flow to the engines were somehow moved from "RUN" to



"CUTOFF," which stopped fuel from reaching the engines.Cockpit voice recordings show one pilot asking, "Why did you cut off?" and the other replying, "I did not," showing clear confusion. A mayday call was made, but it was too late. Although one engine restarted briefly, there wasn't enough power, and the plane crashed near a medical college, killing 241 people on board and 19 on the ground. Only one person survived.The report confirmed that there was no mechanical fault in the engines or fuel system. It's still not known whether the switches were moved by accident, by mistake, or on purpose. The AAIB is now investigating how the switches were moved and why safety locks didn't prevent it.The report also mentioned a 2018 safety notice by the U.S. FAA about a similar switch issue, but it was not mandatory. Air India had not followed it.Investigations are ongoing with support from Boeing, GE, and international agencies. Experts hope the final report, expected in a few months, will provide full answers. Meanwhile, concerns about pilot training, cockpit design, and safety checks are growing.

## How a Term Insurance Plan Calculator Can Help You Make Informed Decisions

Selecting the right term insurance plan is a significant step in ensuring that your family is financially safe in case of your untimely demise. But with so many plans and prices out there, it can get confusing. This is where a Term Insurance Plan Calculator is helpful. It indicates what level of life cover you may require, allows comparisons of different plans, and provides an estimate of the premium. Rather than just guessing, you can get valuable insights that will enable you to make a better decision.Your ideal term plan depends on your age, income, family's requirements, and future goals. The calculator enables you to understand this more quickly, thereby saving you time and avoiding overpayment.

Why You Need Term Insurance?

Before diving into how a calculator works, it's important to know why term insurance is needed:

- It provides financial safety to your family in your absence.
- The plan payout amount can be used to repay debts, cover everyday living costs, and children's education.
- It provides assurance that your family is well off.

But many people underinsure themselves or purchase policies that are not suited for them. That is where something like the Term Insurance Plan Calculator can help.

Steps to Use a Term Insurance Plan Calculator

Using a Term Insurance Plan Calculator is easy and doesn't take much time. Just follow these simple steps to find out how much cover you need and how much you'll have to pay:

1) Enter your basic details

Type in your age, gender, and whether you smoke or not. This helps the calculator know your health risk.

2) Share your income details

Enter how much income you earn every year. Add if you have any loans or people who depend on you.

3) Choose your cover

Pick how much life cover you want, and choose how many years you want the plan for. You can also add riders, like an accidental death rider or a critical illness rider.

4) See your premium

The calculator shows how much you'll need to pay. You can see monthly or yearly amounts.

5) Try different options

Change the cover or years to see how the price changes. This helps you find the best fit for your budget.

6) Pick what suits you best

Look at all the results and choose a plan that gives good protection and fits your pocket.

How the Right Insurance Provider Can Help You Choose the Best Plan

A trusted insurance provider makes it easy for you to find a plan that suits your needs. Whether you are just starting your professional career, have a family to care for, or are planning for retirement, you can create a plan for each stage of life.Insurance providers also have simple tools, like a Term Insurance Plan Calculator on their website, to help you get a plan according to your needs. It lets you see how much life cover you need, how much money you will have to pay as a premium, and what extra benefits you can add. You have the option of whether you would want your life cover to remain constant or rise in the future. Some insurance providers also offer add-ons, such as an accidental death rider or critical illness cover.

Advantages of Planning Early

The earlier you buy a term plan, the better your premium tends to be. This is because younger people are generally healthier and are seen as lower risk by insurance companies. The calculator shows you how premiums increase with age, helping you understand the financial advantage of buying early.Early planning also allows you to choose longer coverage terms. For example, if you buy a term plan in your 20s or early 30s, you can select a policy that covers you for 30–40 years. In this manner, your dependents are insured for longer periods, even as your life goals, requirements, and income change over time.Moreover, starting early gives you more flexibility to choose a higher cover at a manageable cost. You also get the chance to add useful riders, like critical illness or accidental death benefits, at a lower price. The calculator lets you explore all these possibilities, giving you the freedom to design a plan that grows with your life.

Common Mistakes to Avoid

# Pawan Kalyan getting cornered: What's Happening In AP?


The deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan is one of the most explosive political personalities in recent years. While his historic victory in the 2024 election was celebrated by everyone, the situation is completely upside down now.In fact, Pawan Kalyan is the most corner leader in Andhra Pradesh politics now as he has become a scapegoat for almost every political discourse.First, it was the strong and decisive stand Kalyan took in support of the Hindi language. This was followed by the strong statement from Kalyan yesterday as he pretty much implied that the South Indian folk, also start to learn Hindi as the main language.Many people are commenting that the transition of Kalyan from a common politician to such an assertive politician who is propagating in favour of Hindi is not what



they expected from him.In fact, people like Prakash Raj, who had earlier worked with Kalyan, are openly commenting that the deputy CM appears to have sold his political integrity to BJP and pushing their Hindi narrative.While we have this on one side, there is also the political narrative that is being built up against Kalyan at the fundamental level. Incidentally, even YSR Congress is openly, saying that Kalyan doesn't appear to be a part of the administration in Andhra Pradesh.Former Minister Dharmana commented that Kalyan is not a part of the government administration and it is Chandrababu who is calling the shots. He pointed out that the chief minister had secured rupees 2 lakh crore loans but not even 1000 crore is being spent on development.He pointed out that the brunt of the attack will eventually fall on Kalyan as well, and he needs to be prepared for the same.It appears that they have being political scene in Andhra Pradesh is coring Kalyan from all sides, including the Hindi imposition to the lack of welfare activities in the state.

# Saina Nehwal Confirms Split After 7 Years of Marriage

Saina Nehwal finally said it out loud. In a short Instagram post, she confirmed that she and Parupalli Kashyap have separated. After being together for years and married since 2018, it's over. Her words were simple, about choosing peace and moving forward. No drama, no extra details. Just a quiet way to let everyone know.They weren't just husband and wife, they trained together, travelled together, and lived the athlete life most people don't see. Both came up through Indian badminton at the same time. Saina, with her Olympic medal and world number one ranking. Kashyap, with his Commonwealth gold and Olympic quarterfinal run. It always looked like they understood each other's world completely.Kashyap retired in 2024 and shifted to coaching. Since then, people had noticed their absence from each other's social media or public events. There were rumours, but nothing concrete. Saina's post cleared the air without digging into the why. That's been her way, say what matters, skip the noise.This wasn't a messy breakup or a loud announcement. Just two people



who'd been through a lot, deciding to move on. No long letters, no interviews. Just a short message, and then silence. Maybe that says enough.

# Another Day, Another Shocker! H1B Fraudster Caught In Action


The immigration authorities in the United States have started to crack down on the Indian community and also the global community in the country in view of the instructions from the trumpet administration.In this context, something rather untoward has happened with regard to a H1B Visa Holder was caught in action while doing an antisocial activity in the United States.A recent incident in the U.S. involves an H-1B visa holder being investigated for shoplifting at a Target store. This has raised concerns about how such cases affect immigration status. Many people on H-1B visas worry that even small legal issues can cause big problems for their visa or green card process.If the shoplifting case




is minor, and the person either pays a fine, gets the case dismissed, or takes part in a diversion program, it usually won't affect their visa status much. Some people have shared experiences where they were arrested but still got their visa stamping or extensions approved, especially if the case was resolved as a non-criminal matter.However, if the person is convicted of a serious crime or felony, it can lead to visa denial or deportation. Even if a case is still pending, it may create problems during visa renewal or while re-entering the U.S.It's very important to hire an immigration lawyer in such situations. The person must also be honest while filling out visa forms and talking to officials. Having documents that prove the case was cleared or dismissed can help. A small mistake can be fixed, but hiding it can lead to serious consequences.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM








# మిస్టరీగా క్రికెటర్ల మరణాలు..!



రాజేష్ పీటర్.. ఢిల్లీ మాజీ క్రికెటర్ రాజేష్ పీటర్ 1996 ప్రారంభంలో 36 సంవత్సరాల వయసులో న్యూఢిల్లీలోని తన ఫ్లాట్‌లో అనుమానాస్పద పరిస్థితులలో మృతి చెందాడు. ఫాస్ట్ బౌలర్, చురుకైన లోయర్-ఆర్డర్ బ్యాట్స్‌మన్ అయిన పీటర్ 1981-82లో కర్ణాటకతో జరిగిన రంజీ ట్రోఫీ ఫైనల్‌లో తొమ్మిదో వికెట్‌కు అజేయంగా 67 పరుగులు సాధించి అందరి దృష్టి ఆకర్షించాడు. ఢిల్లీ క్రికెట్‌కు ఆయన చేసిన కృషి ఉన్నప్పటికీ, ఆయన ఆకస్మిక మరణం ఆశ్చర్యకరమైనది, ఎటువంటి ఆత్మహత్య లేఖ లేదు ఆయన మరణించిన పరిస్థితులు ఇప్పటికీ వివరించబడలేదు.రాజశ్రీ స్వైన్.. ఒడిశాకు చెందిన 26 ఏళ్ల క్రికెటర్ రాజశ్రీ స్వైన్ 2022లో కటక్‌లోని దట్టమైన అడవిలో చనిపోయి కనిపించారు. ఆమె మృతదేహం చెట్టుకు వేలాడుతూ కనిపించింది. మంచి ప్రదర్శనలు ఇచ్చినప్పటికీ ఆమెను రాష్ట్ర జట్టు నుండి మినహాయించారని నివేదికలు చెబుతున్నాయి. ఇది ఆమె మరణానికి కారణం కావొచ్చు అనే ఊహాగానాలకు దారితీశాయి. ఆమె కుటుంబం, మద్దతుదారులు ఆమె మరణంపై అనుమానాలు వ్యక్తం చేశారు.వీబీ చంద్రశేఖర్.. భారత మాజీ క్రికెటర్ వక్కడై బిక్షేశ్వరన్ చంద్రశేఖర్ ఆగస్టు 15, 2019న చెన్నైలోని తన నివాసంలో మృతి చెందారు. ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా రాణించిన ఆయన 1988, 1990 మధ్య ఏడు వన్డేల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. పదవీ విరమణ తర్వాత, కోచ్, సెలెక్టర్, వ్యాఖ్యాతగా బాధ్యతలు చేపట్టారు. ఆత్మహత్యగా నివేదించబడిన ఆయన ఆకస్మిక మరణం ఆర్థిక ఒత్తిడి, ఆయన క్రికెట్ అకాడమీ నుండి పెరుగుతున్న అప్పుల కారణంగా జరిగిందని ఆరోపించారు.అంకిత్ కేశ్రీ.. 2015లో బెంగాల్‌కు చెందిన అంకిత్ కేశ్రీ %జూాదీ% సీనియర్ వన్డే నాకౌట్ మ్యాచ్ సందర్భంగా మైదానంలో జరిగిన ప్రమాదంలో విషాదకరంగా మరణించాడు. ఆసుపత్రిలో ప్రారంభంలో కోలుకునే సంకేతాలు కనిపించినప్పటికీ, తరువాత అతనికి తీవ్రమైన గుండెపోటు వచ్చి మరణించినట్లు ప్రకటించారు. ఊహించని పరిణామాలు, అతని చికిత్స సమయంలో నిర్వహణ సరిగా లేకపోవడం గురించి వచ్చిన నివేదికలు దేశీయ క్రికెట్‌లో వైద్య సంసిద్ధత గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించాయి.వసీం రాజా.. పాకిస్తాన్ మాజీ ఆల్ రౌండర్ వసీం రాజా ఇంగ్లాండ్‌లో వెటరన్స్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు మరణించాడు. ఆట మధ్యలో ఆయనకు గుండెపోటు వచ్చింది. 54 ఏళ్ల వయసులో ఆయన ఆకస్మిక మరణం క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. మ్యాచ్ సమయంలో ఆయన ఆకస్మిక మరణం వెంటాడే సంఘటనగా గుర్తుండిపోయింది.

# 9 మ్యాచ్‌ల్లో 333 పరుగులు.. 390 రోజుల తర్వాత ధోని టీమ్‌మేట్ దుమ్మురేపే ఎంట్రీ.. ఎవరంటే?

జూలై 14 నుంచి దక్షిణాఫ్రికా, జింబాబ్వేలతో న్యూజిలాండ్ ట్రై సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం కివిస్ జట్టు.. తన ప్రాబబుల్స్‌ను ఎంపిక చేసింది. మేజర్ లీగ్ క్రికెట్ 2025లో 9 మ్యాచ్‌ల్లో 37 సగటుతో 225 స్ట్రైక్ రేట్‌తో 333 పరుగులు చేసి.. అద్భుతంగా రాణించిన డెవాన్ కాన్వేకు టీ20 జట్టులో చోటు కల్పించింది కివిస్ బోర్డు. గాయంతో వైదొలిగిన ఫిన్ అలెన్ స్థానంలో అతడు తిరిగి చోటు దక్కించుకున్నాడు.

390 రోజుల తర్వాత కాన్వే పునరాగమనం..

390 రోజుల తర్వాత డెవాన్ కాన్వే న్యూజిలాండ్ టీ20 జట్టులోకి పునరాగమనం చేశాడు. అతడు చివరిసారిగా జూన్ 17, 2024న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2024లో పాపువా న్యూగినియాతో ఆడాడు. మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్‌లో ఫిన్ అలెన్ విస్ఫోటక ఇన్నింగ్స్ ఆడాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్‌పై 51 బంతుల్లో 5 ఫోర్లు, 19 సిక్సర్లతో 151 పరుగుల చేశాడు. మిచెల్ హే, జేమ్స్ నీషమ్ కూడా న్యూజిలాండ్ జట్టులో చోటు దక్కించుకోవడం గమనార్హం. యువ వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ మిచెల్ హే ఇప్పటివరకు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతంగా రాణించాడు. ఇక నీషమ్ అంతర్జాతీయ అనుభవం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటు టిమ్ రాబిన్సన్‌ను కూడా జట్టులో స్థానం సంపాదించాడు.ఈ ట్రై సిరీస్ జట్టుకు మిచెల్ శాంట్నర్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

న్యూజిలాండ్ జట్టు షెడ్యూల్..

ముక్కోణపు సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్ జట్టు జూలై 16న దక్షిణాఫ్రికాతో తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత జూలై 18న జింబాబ్వేతో రెండవ మ్యాచ్, జూలై 22న దక్షిణాఫ్రికాతో మూడవ మ్యాచ్ ఆడనుంది. ఇక కివిస్ తన చివరి మ్యాచ్ జూలై 24న జింబాబ్వేతో జరగనుంది. అలాగే ఈ సిరీస్‌లోని ఆఖరి మ్యాచ్ జూలై 26న జరుగుతుంది.

ట్రై-సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు:

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), డెవాన్ కాన్వే, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, జాకబ్ డఫీ, జాక్ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, బెవాన్ జాకబ్స్, ఆడమ్ మిల్నే, డారిల్ మిచెల్, విల్ ఓరూర్కే, గ్లెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్ మరియు ఇష్ సోధి

అడిషనల్ కవర్స్:మిచ్ హే, జేమ్స్ నీషమ్, టిమ్ రాబిన్సన్

# ఈ ఇంట్రెస్టింగ్ ఫైట్ లో ఏ సినిమా పైచేయి సాధిస్తుంది!



కోలీవుడ్ లో వరుస హిట్లతో సెన్సేషన్ గా మారిన డైరెక్టర్ లోకేష్ కనకరాజ్. ఖైదీ సినిమా తో సూపర్ హిట్ అందుకున్న అతను ఎప్పుడైతే విక్రం సినిమా తీశాడు అప్పుడు అతని డైరెక్షన్ టాలెంట్ ఆడియన్స్ కి బాగా ఎక్కేసింది. తెలుగులో కూడా లోకేష్ డైరెక్షన్ కి బీభత్సమైన ఫ్యాన్స్ ఉన్నారు. విక్రం తర్వాత చేసిన ప్రయత్నాలేవి ఆయన మార్క్ అందుకోలేదు. లియో అయితే అసలు లోకేష్ ఎందుకు ఇలా చేశాడని అనిపించింది.ఐతే సూపర్ స్టార్ రజినీకాంత్ తో లోకేష్ చేస్తున్న కూలీ మాత్రం మళ్లీ ఆయన్ను ఫాం లోకి తీసుకొస్తుందని అంటున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ అంతా కూడా సూపర్ హిట్ అనిపించుకుంటుంది. రజినీ కూడా కూలీ సినిమాపై సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. లోకేష్ లియో గాడి తప్పింది. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో ఆయన ఇలాంటి తప్పిదాలు చేయకూడదు.ఐతే కూలీతో మళ్లీ లోకేష్ తన ఒరిజినల్ ట్రాక్ లోకి వస్తాడని అంటున్నారు. అసలే కోలీవుడ్ పరిశ్రమ వరుస ఫ్లాపులతో కష్టాల్లో ఉంది. సో లోకేష్ లాంటి డైరెక్టర్ సూపర్ స్టార్ లాంటి హీరోతో చేస్తున్న కూలీ వల్ల ఇండస్ట్రీకి లాభం చేకూరాలి. అలా కాకుండా ఈ సినిమా కూడా నిరాశ పరిస్తే మాత్రం చాలా ఇబ్బంది అవుతుంది.పరిశ్రమ సంగతి అటుంచితే ఖైదీ, మాస్టర్, విక్రం, లియో ఇలా లోకేష్ సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటాడని అనుకుంటే కాస్త గ్రాఫ్ పడిపోయేలా చేస్తున్నాడు. కూలీతో లోకేష్ అసలు సిసలు స్టామినా ప్రూవ్ చేసుకోవాలి. ఎందుకంటే రజినీ లాంటి హీరోతో లోకేష్ లాంటి డైరెక్టర్ కాంబో అంటే అది ఆటం బాంబ్ లాంటిది అలాంటి కాంబినేషన్ సినిమా బ్లాస్ట్ అవ్వాలి కానీ తుస్సుమనకూడదు.మరి లోకేష్ కూలీ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. సూపర్ స్టార్ సినిమా ఎలా ఉండబోతుంది అన్నది చూడాలి. ఆగష్టు 14న ఈ సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు పోటీగా హృతిక్ రోషన్, ఎన్టీఆర్ నటించిన వార్ 2 పోటీకి దిగుతుంది. మరి ఈ ఇంట్రెస్టింగ్ ఫైట్ లో ఏ సినిమా పైచేయి సాధిస్తుంది అన్నది చూడాలి. వార్ 2 సినిమాను కూడా సౌత్ లో తారక్ ఉన్నాడు కాబట్టి భారీగా ప్రమోట్ చేస్తున్నారు. సో వార్ 2 ని తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు.

# కృతి శెట్టి ఈసారి గట్టిగానే..?



ఉప్పెన సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి ఆ సినిమాలో బేబమ్మ పాత్రలో తన అభినయంతో మెప్పించింది. సినిమాలో ఆమెను చూసి పదహారేళ్ల వయసు సినిమాలో శ్రీదేవిలా అనిపించింది. ఉప్పెన బ్లాక్ బస్టర్ కొట్టడంతో ఆ తర్వాత వరుస ఛాన్స్ లు అందుకుంది కృతి శెట్టి. ఐతే అవకాశాలైతే వచ్చాయి కానీ వాటిని సక్సెస్ లుగా మలచుకోవడంలో అమ్మడు ఫెయిల్ అయ్యింది. ఫలితంగా ఎంత త్వరగా సూపర్ క్రేజ్ తెచ్చుకుందో అంతే త్వరగా గ్రాఫ్ పడిపోయేలా చేసుంది.తెలుగులో వరుస ఫ్లాపుల వల్ల కృతి శెట్టి తమిళ పరిశ్రమకు షిఫ్ట్ అయ్యింది. అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాల్లో నటిస్తుంది. కృతి శెట్టి ఈమధ్య మలయాళంలో కూడా ఏ.ఆర్.ఎం అంటూ ఒక ప్రయత్నం చేసింది. ఐతే కృతి శెట్టి మిగతా పరిశ్రమల కన్నా తనకు మొదటి సక్సెస్ ఇచ్చిన తెలుగు పరిశ్రమ మీద ఆసక్తిగా ఉంది. ఇక్కడేమో ఆమెకు పెద్దగా అవకాశాలు ఇవ్వట్లేదు.కృతి శెట్టి మాత్రం ఈసారి గట్టి ప్లానింగ్ తోనే వస్తున్నట్టు ఉంది. ముఖ్యంగా రొటీన్ కథలు వద్దని.. కథలో కొత్తదనం లేదా పాత్రలో కొత్తదనం ఉంటేనే చేయాలని అనుకుంటుందట. ఈమధ్య తెలుగు నుంచి ఒక ఆఫర్ వచ్చినా కూడా కృతి శెట్టి తిరస్కరించిందట. ఎందుకంటే అమ్మడికి అది రొటీన్ రోల్ అనిపించిందట. కథ బాగున్నా అందులో తన రోల్ పాటలు, రెండు సీన్స్ కోసం అన్నట్టె ఉందట.అందుకే కృతి శెట్టి ఆ సినిమాను కాదనేసింది. సో ఇక మీదట ఉప్పెన బేబమ్మని మంచి మంచి రోల్స్ లో చూసే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. బయట ఎన్ని ఆఫర్లు వస్తున్నా సరే తెలుగు పరిశ్రమ మీదే కృతి శెట్టి ప్రేమ చూపించడానికి మరో రీజన్. ఇక్కడ స్టార్ సినిమాలు అన్నీ కూడా పాన్ ఇండియా బొమ్మలే కాబట్టి కృతి శెట్టి ఒక్క పాన్ ఇండియా ఛాన్స్ అందుకుంటే మాత్రం ఆమె దశ తిరిగినట్టే అని చెప్పొచ్చు. మరి బేబమ్మ లక్ ఎలా ఉంది అన్నది చూడాలి. కృతి శెట్టికి హిట్టు పడితే ఉప్పెన భమకి మళ్లీ పాత రోజులు గుర్తు తెచ్చే ఛాన్స్ ఉంటుంది. మరి రొటీన్ కాదంటూ కృతి చేస్తున్న రాబోయే సినిమాల వల్ల ఆమెకు ఎలాంటి క్రేజ్ వస్తుందో చూడాలి.

# భాగ్యం కాంతా కూడా ఈ ఇయర్ లోనే..?

మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ ఆ సినిమాలో తన గ్లామర్ షోతో ఆడియన్స్ ని మెప్పించింది. సినిమా ఫ్లాపైనా సరే భాగ్య శ్రీకి వరుస ఛాన్స్ లు రావడానికి అది ఒక కారణం అయ్యింది. అంతేకాదు మిస్టర్ బచ్చన్ ప్రమోషన్స్ లో భాగ్య శ్రీ చూపించిన ఇంట్రెస్ట్ కూడా ఆఫర్లకు రీజన్ అని చెప్పొచ్చు. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో కింగ్ డం చేస్తున్న భాగ్య శ్రీ ఆ సినిమాతో ఈ నెల 31న రాబోతుంది.ఇక ఈ సినిమా తర్వాత రామ్ తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా చేస్తుంది. ఆ సినిమాలో రామ్ కి తగిన జోడీగా కనిపించబోతుంది. ఈ రెండిటితో పాటు కాంతా అంటూ మరో పీరియాడికల్ కథలో నటిస్తుంది భాగ్య శ్రీ బోర్స్. ఈ సినిమాను సెల్వమని సెల్వరాజ్ తెలుగు, తమిళ్ రెండు భాషల్లో తెరకెక్కిస్తున్నారు.దుల్కర్ సల్మాన్, రానా కలిసి నటిస్తున్న కాంతా సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ తోనే అమ్మడి కెరీర్ లో ఇది ప్రత్యేకమైన సినిమా అయ్యేలా ఉందని అనిపించింది. ఐతే భాగ్య శ్రీ కాంతా రిలీజ్ డేట్ ఎప్పుడన్నది క్లారిటీ రాలేదు. కింగ్ డమ్ ఈ నెల చివరన వస్తుంది.. నెక్స్ట్ రాం సినిమా కూడా మరో రెండు నెలల్లో రిలీజ్ ఉండొచ్చని అంటున్నారు.ఇక ఈ సినిమాలే కాదు కాంతా సినిమా కూడా ఈ ఇయర్ లోనే రిలీజ్ ఉండే ఛాన్స్ ఉందట. సో ఒకే ఏడాదిలో 3 క్రేజీ సినిమాలు అవ్వడం స్టార్ హీరోయిన్స్ కి కూడా కుదరదు. అలాంటి భాగ్య శ్రీ కి ఒకే ఏడాది 3 సినిమాలు రిలీజ్ అవ్వడం తప్పకుండా కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు. భాగ్య శ్రీ బోర్స్ కూడా ఈ 3 సినిమాలతో తన సత్తా చాటాలని చూస్తుంది.అందంతో మిస్టర్ బచ్చన్ లో మెప్పించిన భాగ్య ఇక రాబోతున్న సినిమాల్లో పర్ఫార్మెన్స్ తో కూడా ఆడియన్స్ ని అలరిస్తే మాత్రం టాలీవుడ్ లో కొన్నాళ్ల పాటు అమ్మడు తన ఫామ్ కొనసాగించే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. భాగ్య శ్రీ టాప్ ప్లేస్ కి వెళ్తే ఇప్పుడు స్టార్స్ గా ఉన్న హీరోయిన్స్ కి గట్టి పోటీ ఇస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM